నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 25 ఏప్రిల్ 2024 13 పేజీలు

# ఇంటర్మీడియట్ ఫలితాలలో "అల్ఫోర్స్" చారిత్రాత్మక విజయం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో



# ఇంటర్మీడియట్-2024 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయభేరి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో



## ఈతకు వెళ్లి
# తండ్రి కొడుకులు మృతి

- తిమ్మాపూర్ మండలంలో విషాదం

సూర్య తిమ్మాపూర్

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో ఘోర విషాదం చోటు చేసుకుంది .లోయర్ మానేరు జలశయానికి ఈతకు వెళ్లి తండ్రి కొడుకులు మృతి చెందిన ఘటన కుటుంబంలో విషాదం నింపింది. పోలీసులు కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం వచ్చునుర్ గ్రామానికి చెందిన చాద రంగారెడ్డి (46) గుండ్లపల్లిలోని ఎస్ఆర్ కే స్కూల్ కరస్పాండెంట్ పనిచేస్తున్నాడు.అతనికి పెద్ద కుమారుడు కుమార్ జయ కౌసిక్ రెడ్డి(11),చిన్న కుమారుడు ఓమ్ జయ్ చైతన్య ఆనంద రెడ్డి(9) వున్నారు. అయితే ఎండులు మండుతుండటంతో (మిగతా 2లో)








# ఇంటర్మీడియట్ ఫలితాలలో హుజూరాబాద్ విద్యార్థుల ప్రభంజనం

**సూర్య, హుజూరాబాద్**

ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరాల వార్షిక పరీక్ష ఫలితాల్లో హుజూరాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మైనార్టీ బాలుర గురుకుల విద్యార్థులు డివిజన్ స్థాయి మార్కులు సాధించి శభాష్ అనిపించుకున్నారు.

ం డివిజన్ టాప్ మార్కులతో కాకతీయ విద్యార్థులు....

హుజూరాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి హుజూరాబాద్ డివిజన్ టాపర్ గా నిలిచారు. కళాశాల మొదటి సంవత్సరం ఎంపీసీలో బాషబోయిన ప్రణీత(466/470), గుండేటి నాగలక్ష్మి, ప్రసన్న (466/470) డివిజన్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్ తెలిపారు. బైపీసీ విభాగంలో జంపాల హర్షిణి (435/440) డివిజన్ లో రెండవ స్థానంలో, సీఈసీ విభాగంలో తంగెళ్ళ వైష్ణవి (457/500) మార్కులు సాధించారని అన్నారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో మోతే జీవన లక్ష్మి,(984/1000) సిహెచ్ అమూల్య లు డివిజన్ స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు. 983 మార్కులతో షగుఫ్తానాస్ ద్వితియ స్థానంలో నిలిచారు. బైపీసీ లో సోఫియా తరుణమ్ 976 మార్కులు, సీఈసీ విభాగం లో సబియా ఫారుక్ 969 మార్కులు, జక్కుల రాధిక 963 మార్కులు సాధించారని ఆయన తెలిపారు.






డివిజన్ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి కళాశాల పేరును నిలిపిన విద్యార్థులని కళాశాల ప్రిన్సిపాల్ మారబోయిన వేణుమాధవ్, కళాశాల డైరెక్టర్లు చల్మల్ల రాజేశ్వర్ రెడ్డి, కవ్వ ప్రవీణ్ రెడ్డి, జున్నూతుల ప్రకాష్ రెడ్డిలు అభినందించారు.

ం అత్యధిక మార్కులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు....

హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి కళాశాలకు గుర్తింపు తెచ్చారని కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో అపరాధ అనుష్క 931 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది. బైపీసీలో మేకల సిరి 841 మార్కులు, సీఈసీలో మేకల భవాని 806 మార్కులు సాధించారని తెలిపారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో సిరి చందన 386 మార్కులు, బైపిసి లో జరా మరియ%శీ% 357 మార్కులు, హెచ్ఈసిలో ఈ. అశోక్ 425, రామ్ చరణ్ 427 మార్కులు సాధించారని ఆమె తెలిపారు. ఒకేషనల్ ఇంటర్ లో సిటి విభాగంలో బి. రమేష్ 386 మార్కులు, ఈ సిటి విభాగంలో కె. అభిలాష్ 400 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో సిటీ విభాగంలో కే. అచ్యుత్ 755 మార్కులు, ఈ సిటీ విభాగంలో ఎల్. శశి ప్రీతం 840 మార్కులు, ఈటీవీ భాగంలో పి. సుజిత్ 775 మార్కులు, ఫిషరీస్ లో కె. మణికంఠ 722 మార్కులు సాధించి కళాశాల పేరు నిలబెట్టారని ఆమె అన్నారు. ప్రభుత్వ కళాశాలలో అత్యధిక మార్కులు తీసుకొని వచ్చిన అనుష్కను ప్రిన్సిపాల్ నిర్మల సుగుణ, తులసీదాస్, మురళీమోహన్, విజయేందర్ రెడ్డి, రజిని, రజిత, సుహాసిని, రాజేందర్ లు అభినందించారు.

మైనార్టీ బాలుర గురుకుల విద్యార్థుల ప్రతిభ....

హుజూరాబాద్ కేసీ క్యాంపులోని మైనార్టీ గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఫస్టియర్ బైపిసి గ్రూపులో టి.గణేష్(430/440), టి.శేష సాయి (411/440), ఎంపీసీ లో పి. సాయి తేజ (446/470), యం. జేమ్స్ పాల్ (441/470), సెకండియర్ ఎంపీసీలో ఎండి. అశ్రఫుల్ (911/1000), బైపిసి లో కె. కృష్ణ కౌశిక్ (937/1000) మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ కె. కుమారస్వామి తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కుమారస్వామి డి. మౌనిక, ఎం. సత్యనారాయణ, కే. మధు, ఆర్. పురుషోత్తం, టి. రాజేందర్, డి. యాదయ్య, కె. భాస్కర్, జవెరియా లు అభినందించారు.



# బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా కాల్వ పూర్ణచందర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా కాల్వ పూర్ణచందర్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా కాల్వ పూర్ణచందర్ రెడ్డి మాట్లాడుతూ తన పై నమ్మకంతో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోస్ట్ కు అవకాశం కల్పించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కీ, బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి, సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యావాదములు తెలియజేస్తున్నట్లు చెప్పారు. పార్టీ బలోపేతం కోసం, జరగబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం శయా శక్తుల కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో జరిగిన వివాహ వేడుకల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు నూతన వధూవరులను ఆశీర్వదించి కానుక లు అందించారు ఆయన వెంట జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు పలువురు కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు

# మృతుడి కుటుంబానికి ముడి సరుకుల అందజేత

**సూర్య, వీణవంక**



ఈనెల 22న (సోమవారం) ఉదయం ప్రముఖ బుర్రకథ, యక్షగాన కళాకారుడు, తబలా వాయిద్య కారుడు ఎలుబాక బ్రహ్మాచారి మృతి చెందాడు. బుధవారం తన తోటి కళాకారులు సరస్వతి నాట్యమండలి మల్లారెడ్డిపల్లి కళాకారులందరూ మృతుడి కుటుంబానికి 25 కిలోల బియ్యం, 5 కిలోల నూనె వంట సామాన్లను అందజేశారు. తమ తోటి కళాకారుడు మా నుండి దూరమయ్యాడని మల్లారెడ్డిపల్లి గ్రామ కళాకారులకు తీరని లోటని ఈ సందర్భంగా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి నాట్యమండలి కళాకారులు, వీణవంక మండల సాంస్కృతిక సంస్థల కళాకారుల సమాఖ్య గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి, ప్రధాన కార్యదర్శి గోనెల సమ్మన్న ముదిరాజ్, గణేష్ కళాబృందం అధ్యక్షులు గోనెల పెద్దులు, దూలం కనుకయ్య, ఎలుబాక రవీందర్ చారి, ఎలుబాక శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై ధాన్యం పోస్తే చట్టపరమైన చర్యలు



**- ఎస్ఐ తోట తిరుపతి**

**సూర్య, వీణవంక**

రోడ్డు పై ధాన్యం పోసిన వారు వాటిని వెంటనే తీసివేయాలని, ఇక మీదట ఎవరైనా రోడ్ల పైన ధాన్యం పోసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తోట తిరుపతి హెచ్చరించారు. బుధవారం వీణవంక నుండి వల్భాపూర్ గ్రామం వరకు రోడ్డుపై ధాన్యం ఆరబెట్టిన రైతులతో ఎస్ఐ తోట తిరుపతి మాట్లాడి రోడ్లపై ఇష్టానుసారంగా వడ్లు, మొక్కజొన్న కంకులను అరబెట్టుట వలన మోటార్ సైకిల్స్, కార్లు, బస్సులు ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. చాలా మంది ప్రయాణికులు క్రిందపడి గాయాలపాలు అవుతున్నారని, మీ మీ ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి మీకు అనుకూలమైన స్థలాల్లో కల్లాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రజా జీవనానికి భంగం కలిగించరాదని, రోడ్ సేఫ్టీ నియమాలు పాటించాలని రైతులకు సూచనలు చేశారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గంలో బుధవారం వివిధ వివాహ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రమాదంలో గాయపడ్డ యువకుడిని గుర్తించి దగ్గరుండి ఆసుపత్రికి పంపించి మానవత్వం చాటుకున్నారు. నియోజకవర్గంలోని పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఓ వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు మర్రిపల్లి గూడెం నుంచి కన్నూరుకి వెళ్తుండగా మార్గమధ్యంలో ట్రాక్టర్ ఢీకొని మధు అనే యువకుడు తీవ్రంగా గాయపడటాన్ని గమనించిన ఎమ్మెల్యే తన కాన్వాయ్ ని వెంటనే ఆపారు. హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదంలో గాయపడ్డ మధుని తానే స్వయంగా పట్టుకొని మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ఫోన్ చేసి చికిత్స అందించాల్సిందిగా డాక్టర్ ని విజ్ఞప్తి చేశారు. అనంతరం బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించడానికి తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని చెప్పారు. కాగా ప్రమాదం పట్ల స్పందించి తన సహృదయలను చాటుకున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పలువురు అభినందించారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**సూర్య, వీణవంక**

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మురహరి రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అతిధి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి తన అనుచరులను పంపించి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు పోతరవేన సతీష్, మద్దుల ప్రశాంత్, కాసనగొట్టు కర్ణాకర్, బోయిన విద్యాసాగర్, ఐలయ్య, బిక్షపతి, మొగిలి, సమ్మయ్య, చింటు తదితరులు పాల్గొన్నారు.

# ట్విట్టర్ పోస్ట్ కు స్పందించిన అధికారులు

**సూర్య-పెద్దపల్లి రూరల్05:**



మండలం లోని కుర్మపల్లి గ్రామం లో వృథా అవుతున్న త్రాగునీరు అని గ్రామానికి చెందిన ఒకరు ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. వెంటనే పంచాయతీ అధికారులు స్పందించారు. అక్కడకు డి ఎల్ పి ఓ వేణుగోపాల్ వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాలకుర్తి, ధర్మారం కు వెళ్లే క్రెషర్ లారీలు ఎక్కువ లోడ్ తో వెళ్లడం వలన దగ్గర ఇండ్లలో దుమ్ము రావడం వలన హనుమాన్ గుడి లో ఉన్న బోర్వెల్ ఆన్ చేసి పక్కన ఉన్న




గృహములవారు రోడ్ల పై నీరు నీరు పడుతున్నారు. దీని వల్ల రోడ్డుపై గుంతలు ఏర్పడి నీళ్ళు నిలిచాయి. వృధా కాకుండ ఎవ్వరు మోటర్ ఆన్ చేయకుండా సంబందించిన బోర్వెల్ కు స్టార్టర్ బాక్స్ కి తాళం వేశారు. అనంతరం ట్రాక్టర్ సహాయంతో గుంతలు లేకుండా చదును చేశారు. ఆయన వెంట ఎంపీ ఓ సుదర్శన్ , ఆర్డబ్ల్యూఎస్ డి మధు, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

# బీఎస్పీ కి కొంగల కుమార్ యాదవ్ రాజీనామా

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన కొంగల కుమార్ బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసినట్లు సమాచారం. 2003 నుంచి ఎన్ఎస్ యుఐ కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడినా నాయకుడు, కొన్ని కారణాల వల్ల బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఆ తరువాత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తోనే బహుజన రాజ్యం వస్తుంది అనే నమ్మకంతో బీఎస్పీ లో చేరారు. కానీ నమ్మకం లేని చోట ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టలేక కాంగ్రెస్ పార్టీతోనే బహుజన రాజ్యం వస్తుందని నమ్మకంతో త్వరలో కాంగ్రెస్ పార్టీలో తన అనుచరులతో చేరడానికి సిద్ధమయ్యారు.

# ఉద్యోగులతో మమేకమైన సీఅండ్ఎండీ బలరాం నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ నూనావత్ బలరాం నాయక్ బుధవారం రామగుండం రీజియన్ లో పర్యటించారు. ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో పర్యటించి ఉద్యోగులతో ఆయన ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్జీ-2 జీఎం ఎల్.వి.సూర్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ సుంకరి మధుసూదన్ రావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో జగిత్యాల ఆల్ఫోర్స్ ప్రభంజనం

**సూర్య జగిత్యాల**

ఇంటర్ మొదటి , రెండో సంవత్సరం పరీక్ష ఫలితాలు బుధవారం వెలువడగా జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు స్టేట్ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్. వి. నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో470 మార్కులకు గాను పట్నం వర్షిత్ 467, శ్రీపతి సిద్ధార్థ 467, తన్నీరు కృష్ణవేణి 467, రాజారపు లహరిక 467, అల్లే నిషిత 467, భోగ భార్గవి 467, ఇనుగుర్తి అంకిత్ సాయి 466 మార్కులు సాధించి ఆల్ఫోర్స్ కళాశాలకు వన్నె




తెచ్చారు. బైపిసి విభాగంలో440 మార్కులకు గాను నగునూరి హర్షిత 437, సలేహా టబసుమ్ 436, మార్కులు, సి ఈ సి విభాగంలో 500 మార్కులో గాను కుమ్మరాజుల శివ చరణ్ 490 అతిగా అన్నం 489 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరంలో ఎంపిసి విభాగంలో వెయ్యి మార్కులకు గాను ఆడ్డగట్ల అన్విత 990, యాస కీర్తిరెడ్డి 988, ముస్కాన్ మెహేక్ 988, సంకీల రవి 987, కదారి రమ్య 987, గుండి సమన్విత 987, అఖిల 987, కాసారపు గాయత్రి 986, చల్ల లావణ్య 986, బైపిసి విభాగంలో వెయ్యి మార్కులకు గాను కొమురవెల్లి సార్వాని 979, సి ఈ సి విభాగంలో వెయ్యి మార్కులకు గాను మదీహా నజీర్ 976, మార్కులు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ మార్కులు సంపాదించిన విద్యార్థిని, విద్యార్థులను , తల్లిదండ్రులకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ అర్బన్ మండలా ల్లో గల ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సెర్ప్ డి.పి.యంలు మల్లేశం, విజయ భారతి,సివిల్ సప్లయ్ అధికారి వర ప్రసాద్ లు మోరపల్లి, అంబారిపేట, తాటిపల్లి తదితర కేంద్రాలను బుధవా రం సందర్శించడం జరిగినది. కొనుగోలు ప్రక్రియ, పుస్తకాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించడం జరిగింది. కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని ఎప్పటికప్పుడు నాణ్యత ప్రమాణాల ప్రకారం కొనుగోళ్లు చేయడం జరుగుతుందని,కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు తూకం వేయించాలని, సిబ్బంది కూడా పుస్తకాలను సక్రమంగా వ్రాయాలని,ఆన్లైన్ కి సంబంధించి టాబ్ లో ఎంట్రీ చేయాలని తద్వారా రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. మండలంలో ఇప్పటి వరకు 17 కేంద్రాల్లో 20000 వేల క్వింటాళ్ల ధాన్యం సేకరించడం జరిగిందని,ఇంకా వేగంగా కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.ఏపియం వి.గంగాధర్, ఏ.ఈ.ఓ. లు శ్రీనివాస్, నగరాజ్,సి.సి.లు పి.గంగారాం, సాగర్, సిబ్బంది కరుణ, శేఖర్, హారిక, కమిటీ సభ్యులు,రైతులు ఉన్నారు.

## కోరుట్లలో క్యాంపస్ డ్రైవ్

**సూర్య -కోరుట్ల**




పట్టణంలోనిశ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈనెల 28 ఆదివారం ఉదయం 10:30 గంటలకు , ఫ్లిప్కార్ట్ , డెలివరీ, టైమ్స్ ప్రో , యాక్సిస్ బ్యాంక్ ,ఎస్ బ్యాంక్, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ కంపెనీలలో ఉద్యోగాల కొరకు శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది అని కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్లు తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వృధా చేసుకోకుండా కోరుట్ల పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగయువతీ యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు . కోరుట్లలోనే ఉద్యోగాలు కల్పించడానికి మన శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ప్రతి యువతీ యువతకు ఇప్పటివరకు ఎన్నో క్యాంపస్ డ్రైవులు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపస్ డ్రైవ్ లో ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారు. మరింత సమాచారంకొరకు ఈ కింది నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.
9700899111 8106764653విద్యా అర్హతలు: గ్రాడ్యుయేషన్ మరియు 28 సంవత్సరాలు వయసు మించకూడదు డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ కి సంబంధించిన సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డు మీ యొక్క రెస్యూమ్ తీసుకొని ఇంటర్వ్యూకి రాగలరు అని అన్నారు.

## ఉపాధి కూలీలకు రోజువారి వేతనం పెంచుతాం

**- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**



కూలీలకు రోజు వారి వేతనం పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండ లం లక్ష్మీదేవి పల్లి లో ఉపాధి హామీ కూలీలతో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎం పీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ కూలీలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. నిరుపేద గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో సోనియా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిగా హామీ పథకం రూపొందించాలని గుర్తు చేశారు. ప్రతి కుటుంబానికి వందరోజులకు మించి పని కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజువారి వేతనం రు.400 పెంచుతామని హామీ ఇచ్చారు. వేసవికాలంలో ఉపాధి హామీ కూలీల బోనస్ పెంచుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పక్షపాతి అని, ప్రజల సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు అండగా నిలువాలని కోరారు. రాబోయే ఎంపీ ఎన్నికలు తనకు అండగ నిలువాలని కోరారు. నిరుపేద కూలీలకు పని కల్పించాలని సంకల్పంతో ప్రారంభించిన ఉపాధి హామీ పథకానికి ఏటా నిధుల కేటాయింపు తగ్గిస్తూ మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళల సాధికారిక త కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, రు.500 సిలిండర్ అందిస్తున్నామని అన్నారు.రాబోయే ఖరీఫ్ నాటికి రుణ మాఫీ చేస్తామని అన్నారు. తనను ఎంపిగా గెలిపించాలని కూలీలను కోరారు.

## పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కారం

**సూర్య జగిత్యాల**



జిల్లాకు చెందిన పలువురు పెన్షనర్ల పెండింగ్ సమస్యలు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరిష్కా రం చేయించినట్లు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టి.పి.సి.ఏ. అసోసియేషన్ కార్యాలయంలో పరిష్కార పత్రాలను పెన్షనర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత మూడు మాసాలుగా పెండింగులో ఉన్న20 మంది పెన్షనర్ల వైద్య ఖర్చుల బిల్లులను హైదరాబాద్ డి.ఎం.ఈ.లో మంజూరు చేయించామన్నారు. పదవీవిరమణ చెందినప్పటికీ వివిధ శాఖల్లో పెండింగులో ఉన్న నలుగురి క్రమశిక్షణ కేసులను, ఏ.జీ.కార్యాలయంలో ఉన్న ఇద్దరి పెన్షన్ పెండింగ్ కేసులను టీ ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్,తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల. నర్సయ్య ల సహకారం తో పరిష్కరించబడ్డాయని,తమ అసోసియే షన్ పెన్షనర్ల సమస్యల కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు వెలుముల ప్రకాశ్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు పి.ఆశోక్ రావు, సత్యనారాయణ, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్ పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్

**సూర్య కోరుట్ల టౌన్**



పారిశుధ్య పనులను, హరితహారంలో నాటినటువంటి మొక్కలను మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, జవాన్లు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో బాలికల ప్రభంజనం

**సూర్య వెల్లటూర్**

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో కుమ్మరిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో మోడల్ స్కూల్ విద్యార్థులు ముద్దసాని సాహిత్య (బీరుసాని గ్రామం)ఎంపీసి లో 928/1000 అత్యధిక మార్కులు సాధించింది. సింగం సాయితేజ బైపీసి లో 892/1000 అధిక మార్కులు సాధించింది. బోరె నవ్య సిఈసి లో 891 మార్కుల ఉత్తీర్ణత సాధించగా ఇంటర్ ప్రథమ సంవత్సరం లో ఎనగందుల అక్షయ 431/500 మార్కులు సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కట్ల శ్రీనివాస్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం 58శాతం,ఇంటర్ ప్రథమ సంవత్సరం లో 68శాంతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో ఒకే ఇంట్లో విరిసిన విద్యా కుసుమాలు

**సూర్య బీర్పూర్**





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ఒకే ఇంట్లో అక్కా, చెల్లెల్లు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరి చారు. బీర్పూర్ మండలం తుంగూరు కు చెందిన పొన్నమళ్ళ రాజేశం లలితల కుమార్తెలు రమ్య, రక్షిత లు బీర్పూర్ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో రమ్య ఎం పి సి లో 923 మార్కులు సాధించగా, ఎం పి సి లో రక్షిత 944 మార్కులు సాధించింది. ఇదే కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బై పి సి లో పర్వతం సహజ 924 మార్కులు సాధించింది. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు.

## మేడే కు అన్ని వర్గాలు బంద్ పాటించాలని

**- అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు వినతి**

**సూర్య జగిత్యాల**



కార్మిక దినోత్సవం పురస్కరించుకుని "మే" డే నాడు అన్ని వర్గాలు బంద్ పాటించేలా చూడాలని ఏఐటీయూసీ నాయకులు వెన్న సురేష్,కిరణ్ కుమార్, కోరుకంటి శ్రీనివాస్, ఎండి అథిక్ లు అధికారులను కోరారు. బుధవారం ఈమేరకు కార్మికశాఖ సహాయ కమిషనర్ కు నాయకులు వినతిపత్రం అందజేశారు. మే1న పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, దుకాణాలుఅలాగే కార్మికులు పనిచేసే ప్రాంతాలు మూసి ఉండేలా కార్మికశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనలు ఉల్లంగించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## శిశు సంరక్షణ సెలవులు మహిళలకు రాజ్యాంగ హక్కు

**సూర్య జగిత్యాల**

మహిళా ఉద్యోగుల హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని టీ బీసీ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు,న్యాయవాది హరి ఆశోక్ కుమార్ ఉద్యోగుల సమాచారం కోసం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిశు సంరక్షణ సెలవు మహిళలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కుగా పేర్కొందన్నారు. అంగ వైకల్యం గల పిల్లల సంరక్షణలో ఉన్న తల్లికి శిశు సంరక్షణ సెలవు నిరాకరించడాన్ని తీవ్రమైన సమస్యగా పరిగణించింది. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పని చేస్తున్న ఓ మహిళా ఉద్యోగినికి జన్మత జన్యుపరమైన లోపాలు ఉన్న కుమారుడు జన్మించాడు. దాంతో పుట్టినప్పటినుంచే పలు ఆపరేషన్లు చేయాల్సివచ్చింది. ఇందుకోసం ఆమె సెలవులన్నీ వాడేసింది. సెంట్రలసివిల్ సర్వీసెస్ రూల్స్ ప్రకారం ఆ మహిళా ఉద్యోగికి శిశు సంరక్షణ సెలవులు ఇవ్వాల్సి ఉండగా సంబంధించిన అధికారులు నిరాకరించారు. దాంతో ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి. వై.చంద్రచూడ్ ,జస్టిస్ జే.బి.పార్టీవాలాల ధర్మాసనం విచారణ జరిపారు. ఇలాంటి సందర్భాల్లో సీసీఎల్ఏలు ఇవ్వక పోవడమేమిటని ప్రశ్నించింది. సెలవులు నిరాకరిస్తే ఆమె ఉద్యోగాన్ని విడిచిపెట్టాల్సిన పరిస్థితి వస్తుందని, అలాంటప్పుడు మరిన్ని సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేసింది. దీనిపై విధాన పరమైన నిర్ణయం తీసుకోవడానికి హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. మహిళా శిశు సంక్షేమ కార్యదర్శి,సాంఘీక సంక్షేమ శాఖ కార్యదర్శులు సభ్యులుగా ఉండాలని సూచిస్తూ జులై 31లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసిందని హరి ఆశోక్ కుమార్ మహిళా ఉద్యోగుల సమాచారం కోసం కేసు వివరాలను తెలిపారు.

# ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన సింగరేణి బాస్

**- త్వరలో అందుబాటులోకి కార్డియాక్ క్యాథ్ ల్యాబ్**

**- ఇక పై ఇక్కడే గుండె సంబంధిత వ్యాధులకు పూర్తిస్థాయి వైద్య సేవలు - సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం**

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిని బుధవారం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఎన్.బలరాం ఆకస్మికంగా తనిఖీ చేసి కార్మికులు వారి కుటుంబ సభ్యులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని పోస్ట్ ఆపరేటివ్ వార్డ్ ను తనిఖీ చేసి అదునాతన సాంకేతికతతో ఏర్పాటు చేయబోయే "కార్డియాక్ క్యాథ్ ల్యాబ్" ఏర్పాటు కు అవసరమైన వసతులు సిఅండ్ఎండి పరిశీలించారు. కార్డియాక్ క్యాథ్ ల్యాబ్ ఏర్పాటుకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరిత గతిన పూర్తి చేయాలని రామగుండం ఏరియా-1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ సంస్థకు చెందిన ఏరియా ఆసుపత్రిలో త్వరలో "కార్డియాక్ క్యాథ్ ల్యాబ్" ను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, ఇందులో గుండె యొక్క ధమనులను, గదులను దృశ్యమానం చేయడానికి, ఏదైనా స్టెనోసిస్, అసాధారణతను గుర్తించడానికి ఉపయోగించే



దయాగ్నస్టిక్ ఇమేజింగ్ పరికరాలతో కూడిన పరీక్ష గది ఏర్పాటు కోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వివరించారు. గుండె-ఆరోగ్యకరమైన కార్యాచరణ ప్రణాళికలను అభివృద్ధి చేయడం నుండి సంక్లిష్టమైన శస్త్రచికిత్సా విధానాలను నిర్వహించడం వరకు సమగ్ర గుండె సంరక్షణ సేవలు సింగరేణి ఆసుపత్రిలో అందుబాటులోకి రావడం జరుగుతుందని తెలిపారు. కార్డియాక్ కాథెటరైజేషన్ లాబొరేటరీ లు సాధారణంగా హైదరాబాద్ లాంటి నగరాల్లోని సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లలో మాత్రమే ఉన్నాయని, క్యాథ్ ల్యాబ్ ను సింగరేణి లోనే మొదటి సారిగా రామగుండం ఏరియా-1 లో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. వివిధ గుండె సంబంధిత పరిస్థితుల మూల్యాంకనం, చికిత్సలో సహాయం చేయడానికి అవసరమైన సాధనాలు మరియు సాంకేతికతలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని, తద్వారా గుండె కు సంబందించిన అత్యవసర అన్ని రకాల పరిక్షలు, వైద్యం ఇక్కడే అందించడం జరుగుతుం దని సిఅండ్ఎండి బలరాం చెప్పారు. కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు అత్యుత్తమ మైన, అధునాతన వైద్య సదుపాయాలు కల్పిం చుట కోసం ఖర్చుకు వెనుకాడేది లేదని, ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సింగరేణి ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించడం జరుగు తుందని వివరించారు. గుండె సంబంధిత సమ స్యలు ఎదురైనప్పుడు హైదరాబాద్ కు వెళ్ళే అవసరం లేకుండా ఇక్కడే అన్ని రకాల వైద్య పరీక్షలు, సేవలు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని సింగరేణి బాస్ తెలిపారు. సిఅండ్ఎండి వెంట జిఎం లు చింతల శ్రీనివాస్, ఎల్.వి.సూర్య నారాయణ, డివైసిఎంఒ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, హెల్త్ అధికారులు డాక్టర్ సుమన్, డాక్టర్ కారం పద్మ, ఇతర అధికారులు ఉన్నారు.

## వాణీ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యార్థులలో ఉత్సాహాన్ని ఆత్మవిశ్వాసాన్ని సంప్రదించడమే లక్ష్యంగా బుధవారం సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ పాఠశాల లో ఘనంగా యూ.కే.జీ పూర్తి చేసుకున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్-డే కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.ఏ ఖయ్యూం, వైస్ ప్రిన్సిపాల్ ప్రేమలీల మాట్లాడుతూ పిల్లలను బాధ్యతా యుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర చాలా గొప్పదని తెలియజేశారు. వివేది విద్యార్థులు తమ ఆటపాటలతో కార్యక్రమాన్ని అలరింప చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.ఏ ఖయ్యూం, వైస్ ప్రిన్సిపాల్ ప్రేమ లీలా, పి.ఇ.టీ బుద్దుల తిరుపతి, ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులు, పోషకులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్ లో హద్దురాళ్ల తొలగింపు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాఘవపూర్ గ్రామంలో అక్రమ వెంచర్‌లో అధికారుల అదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ సిబ్బందితో హద్దు రాళ్లను తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ అనుమతులు లేకుండా వెంచర్లు పెట్టకూడ దని, అలాంటి వాటిలో ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేయకూడదని సూచించారు.

## కల్వచర్లలో ముగిసిన సప్తహం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని కలవచర్ల గ్రామం లో గల ప్రముఖ పుణ్యా క్షేత్రమైన ఉమ మహేశ్వర స్వామి ఆలయం లో శివ రామ కృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో సప్తాహం వేడుకలు బుధవారం ముగిశాయి. వేడుకలు ఏడు రోజుల పాటు వైభవోపేతంగా కొనసా గాయి. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. భజన, సంకీర్తన నిర్వహించారు. ఆలయ కమిటీ,దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు .ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక సత్తయ్య ఆధ్వర్యంలో శివ రామ కృష్ణ భజన మండలి సభ్యులకు, అలాగే ఏడు రోజులుగా ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత కు పాటుపడుతున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువా కప్పి సన్మానించారు. ఆలయ పరిసరాల్లో సేవలు అందించిన వాలంటీర్ లను కూడా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## సెంటినరీ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ సమస్యలు పరిష్కరిస్తాం

**-షాపింగ్ కాంప్లెక్స్‌ను స్వయంగా పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని సెంట నరీ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ సమస్యలు పరిష్కరిస్తామని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మండలంలోని మంథని- పెద్దపల్లి ప్రధాన రహదారి లోని సెంటినరీ కాలనీ వివిధ షాపుల యజమానులు రోడ్డు పనులు విస్తరణ జరుగుతున్నందున రోడ్డు ఏత్తుగా ఉన్నందున షాపులు కిందికీ ఐన0దున షాపులు ఎత్తు పెంచుకోనుటకు మరియు విద్యుత్తు లైన్‌ను షాపులకు అడ్డులేకుండా మార్చుటకు సింగరేణి ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు తో ఫోన్ మాట్లాడి షాపులకు అనుమతి ఇవ్వాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిఎంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ షాపుల యజమానులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి శాలువాతో సన్మానం చేశారు మంత్రి వెంట రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు తోట చంద్రయ్య, ముస్త్యాల శ్రీనివాస్, బర్ల శ్రీనివాస్, కాట0 సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీయోగానంద లక్ష్మీనృసింహున్ని దర్శించుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట, పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ

**సూర్య జూలపల్లి**





పెద్దాపూర్ గ్రామ శివారులోని శ్రీయోగానంద లక్ష్మీనృసింహ స్వామి క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవం సందర్భంగా ఉదయం పెద్దపల్లి ఎమ్మె ల్యే చింతకుంట విజయ రమణారావు దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా జాతరలో భక్తుల దాహార్తి తీర్చడం కొరకు కాంగ్రెస్ నాయకుడు అతీక్ పాషా ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతీక్ పాషాను ఎమ్మెల్యే అభినందించారు. పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మధ్యాహ్నం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరువురు నేతలు ఆలయ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించడానికి కృషి చేస్తామని నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో పాడి పంటలతో విలసిల్లాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు.వారి వెంట జడ్పిటిసి సభ్యులు బొద్దుల లక్ష్మణ్, ఎంపీటీసీ గొట్టిముక్కుల రజని,కాంగ్రెస్ నాయకులుపుల్లూరి వేణుగోపాల్ రావు, దారబోయిన నరసింహం,గండు సంజీవ్, గొట్టిముక్కుల రవీందర్ రెడ్డి,బొజ్జ శ్రీనివాస్,పాఠకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు వినతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ఆటో యూనియన్ల రాష్ట్ర జె ఏ సి కమిటి ఆదేశాల మేరకు పెద్దపల్లి డిప్యూటీ తహసీల్దార్ తిరుపతికి వినతి పత్రం అందజేశారు. ఆనంతరం జెఏసి రాష్ట్ర అధ్యక్షులు మంద రవి మాట్లాడు తూ మహాలక్ష్మి పథకానికి వ్యతిరేకం కాదని కాని అట్టి పథకం వల్ల ఆటో డ్రైవర్ల జీవితాలు గోడ్డలి పెట్టుగా మారిందని అన్నారు. తద్వారా రాష్ట్రంలో 50 మంది ఆటో డ్రైవర్లు చనిపోయారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను చూపెట్టాలని,ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు 25 లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లిస్తూ, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జె ఏ సి రాష్ట్ర అధికార ప్రతినిధి దార మధు పాల్గొన్నారు.

## మంథని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో పట్టుబడ్డ వాహనాల వేలం

**సూర్య మంథని**



మంథని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో వివిధ కేసులలో పట్టుకున్న వాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ రాకేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిప్యూటీ కమిషనర్ ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ కరీంనగర్ వారి ఆదేశం మేరకు, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి పెద్దపల్లి గారి ఆధ్వర్యంలో తేదీ 26.04.2024 రోజు ఉదయం 11 గంటలకు మంథని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో వివిధ కేసులలో పట్టుబడిన (6) ద్విచక్ర వాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు, ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనవచ్చని మంథని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాకేష్ కుమార్ తెలిపారు.పూర్తివివరాల కోసం ప్రొహిబిషన్ మరియూ ఎక్సైజ్ స్టేషన్ మంథని నందు సంప్రదించవచ్చని ఆయన తెలియజేశారు.

## మేడే ఉత్సవాలకు కార్మికులంతా కదిలి రావాలి

**సూర్య మంథని**



మే1న కార్మిక దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే మేడే ఉత్స వాలకు మంథని నియోజకవర్గ పరిధిలోని కార్మికులంతా కదిలి రావాలని గౌతమి కార్మిక సంఘం వ్యవస్థాపకులు కొండేల మారుతి కోరారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించుకునేందుకు ఐక్యమత్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ వాటి పట్ల కార్మికులకు అవగాహన లేకపోవడంతో అవి దరి చేరడం లేదని ఆయన పేర్కొన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ చెందిన బ్రహ్మం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులచే కార్మికుల దినోత్సవం మే డే రోజున ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కార్మికులందరికీ అవగాహన కల్పించనునట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్మిక సంఘాల ప్రతినిధులు రామడుగు మారుతీరావు, రంగుశంకర్, తాటిబుచ్చయ్య గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రశాంతంగా సాగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ - పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలి**





సూర్య కరీంనగర్ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు.బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని, బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించి ఏప్రిల్ 26 నాటికి ఓటరు తుది జాబితా రూపొందించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో క్యూలైన్ల వద్ద ప్రత్యేక వసతులు కల్పించాలని సూచించారు. ఈవీఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమిషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫారం 12డీ కింద ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న వారు, అత్యవసర విధుల నిర్వహణ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఇంటి వద్ద నుంచి దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల ఓట్ల స్వీకరణకు అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలని, పక్కా షెడ్యూల్ రూపొందించాలని పేర్కొన్నారు. ఇంటి వద్ద ఓటింగ్ కోసం దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్ధం చేయాలని అన్నారు. మే 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని సూచించారు .పోలింగ్ ప్రక్రియలో ఈవీఎం యంత్రాలు సక్రమంగా పనిచేయకపోతే వెంటనే రిజర్వ్ ఈవిఎం యంత్రాలను సెక్టార్ అధికారులు మార్చే విధంగా సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పోలింగ్ ముగిసిన తర్వాత ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి అవసరమైన నివేదికలు పకడ్బందీగా నమోదుచేసి అందించేలా జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు. , పోలింగ్ శాతంపై 3 గంటలకు, 5 గంటలకు అందించే నివేదికలు పక్కాగా ఉండాలని, అధికారులు నిర్లక్ష్యంగా ఉండకుండా అప్రమ త్తంగా వ్యవహరించాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ లను పోలింగ్ పూర్తయిన అనంతరం అభ్యర్థుల ముందు క్లోజ్ చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం పోలింగ్ కు ఈవీఎంలను సిద్ధం చేసి ఉంచాలని పేర్కొన్నారు. నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎలాంటి లోటుపాటు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో కే మహేశ్వర్, సిపిఓ కొమురయ్య, జడ్పి సీఈవో శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లిలో ఘనంగా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

సూర్య, వీణవంక



వీణవంక మండలంలోని పోతిరెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిం చిన దేవాలయంలో శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో భాగంగా బుధవా రం గౌడ కులస్తులు ఆలయ ఆవరణలో వేద పండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా సామూహిక విగ్రహ ప్రతిష్టాపనను ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులు కుటుంబ సభ్యుల సమ్మేళనంగా కుల దేవత రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కోసం సంప్రదాయబద్దంగా డప్పు చప్పుళ్లతో ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు విగ్రహ ప్రతిష్టాపనను అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గౌడ సంఘ కులస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఘన్ముకుల మోడల్ స్కూల్ హవా

సూర్య, వీణవంక



బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో వీణవంక మండలం ఘన్ముకుల తెలంగాణ మోడల్ స్కూల్ మంచి ఫలితాలు సాధించింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 82 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని, ఫలితాల శాతం 87.8 శాతం. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 56 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 52 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని ఫలితాల శాతం 92.8 శాతం గా ఉందని ప్రిన్సిపాల్ వేణు గోపాల్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో 443/470 అలేఖ్య, బైపిసి లో 429/440 అక్షయ, సిఈసి లో 437/500 అక్షయ లు మార్కులు సాధించారు. అదే విధంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో ఎంపీసీ లో 970/1000 అభినయ్, బైపిసి లో 908/1000 లక్ష్మి ప్రసన్న, సిఈసి లో 891/1000 అర్చన లు మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ డా. వేణు గోపాల రెడ్డి అభినందించారు.

## ఎంపీ బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన కాంగ్రెస్ నేతలు



సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ నేతలు మానకొండూరు నియోజక వర్గంలోని కేశవపట్నం మం డలం లింగాపూర్ ఎంపీటీసీ అంతం లతా రాజెడ్డి, మెట్ పల్లి ఎంపీటీసీ కొయ్యాడ శోభారాణి ఆధ్వరం లోని పలువురు నేతలు ఈరోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి విచ్చేసి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ వారందరికీ కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ విధానాలు, రాష్ట్రంలో బండి సంజయ్ చేస్తున్న పోరాటాలకు ముగ్ధులై తాము బీజేపీలో చేరినట్లు ఆయా నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు బిజిలి సారయ్య, రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, కొయ్యడ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ లో పుల్లాచారి " వీలునామా " నాటక ప్రదర్శన

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణానికి చెందిన కథ, నవలా రచయిత, నంది అవార్డు గ్రహీత రావుల పుల్లచారి రాసిన వీలునామా నాటికను హైదరాబాద్ లో ప్రదర్శించారు. నాటక రంగ అభివృద్ధి కోసం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాటక ప్రదర్శనలు జరగగా డాక్టర్ పద్మప్రియ దర్శక పర్యవేక్షణలో బెజ్జోడు పర్వతాలు దర్శకత్వంలో వీలునామా నాటిక ప్రదర్శించారు. కాగా నేటి సమాజంలో పిల్లలు తమ వృద్ధ తల్లిదండ్రులను కొడుకులు, కోడళ్లు ఎలా నిర్లక్ష్యం చేస్తున్నారో, కుటుంబ అనుబంధాలు ఎలా తగ్గిపోతున్నాయో తెలుపుతూ ప్రదర్శించగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. కాగా నాటక రచయిత పుల్లాచారి ని పలువురు రంగస్థలం కళాకారులు, విద్యా అభిమానులు సాహిత్య అభిమానులు అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో కాకతీయ హవా..

సూర్య జమ్మికుంట

బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో జమ్మికుంట కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు ఎంపీసీ సెకండ్ ఇయర్ లో శ్రీ వాణిదేవి 984 మార్కులు బైపిసి సెకండియర్ లో జెనబ్ ఆఫ్రిన్ 989 మార్కులు సిఇసి సెకండియర్ లో ఆర్ కోమల 947 మార్కులు ఎంపీసీ ఫస్టియర్ లో ఆఫ్రిన్ సుల్తానా 465 మార్కులు బైపిసి లో సమ్మరీ ముస్కాన్ 437 మార్కులు సాధించి జమ్మికుంట పట్టణంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులుగా పేరు తెచ్చుకున్నారు వీరిని కళాశాల కరస్పాండెంట్ ఆవిర్నేని సుధాకర్ రావు ప్రిన్సిపాల్ రవిబాబు అభినందించారు

## ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

సూర్య కరీంనగర్



తిమ్మాపూర్ మండలం పొరండ్ల గ్రామానికి చెందిన మామిడిపల్లి అనిల్ అను వ్యక్తి అదే గ్రామానికి చెందిన కొండ్ర అనిల్ అను వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని, దళిత బందు, సదరం సర్టిఫికెట్ ఇప్పిస్తానని సుమారు మూడు లక్షల ముప్పై ఆరు వెలు తీసుకొని తాను మాజీ మినిస్టర్ గంగుల కమలాకర్ వద్ద పని చేస్తున్నానని నమ్మించి మోసం చేసిన నేరంలో ఎల్ ఏం డి కాలనీ పోలీసులు ఇతనిని అరెస్టు చేసి గౌరవ కోర్టులో హాజరు పరిచినారు.

## "వెలిచాల" అభ్యర్థిత్వం ఖరారు

**కాంగ్రెస్ పార్టీశ్రేణుల్లో హర్షాతిరేకాలు**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



ఎట్టకేలకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ బుధవారం సాయంత్రం పార్టీ అధిష్టాన వర్గం ప్రకటన చేసింది. దీంతో కొంతకాలంగా అభ్యర్థిత్వంపై కొనసాగుతున్న ఉత్కంఠతకు తెరపడింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు పేరును ప్రకటించడంతో పార్టీ కార్యకర్తల్లో ఆనందోత్సవాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. ఈనెల 12న రాజేందర్ రావు నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్న తరుణంలో వెలిచాల రాజేందర్ రావు పేరు ఖరారు కావడం విశేషం. అభ్యర్థిత్వం విషయంలో ఉత్కంఠకు తెర తొలగిన నేపథ్యంలో పార్టీశ్రేణులు ఉత్సాహంతో అభ్యర్థి విజయానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి కరీంనగర్ నియోజక వర్గంలో జయ కేతనం ఎగరేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.

## ఇంటర్ ఫలితాల్లో మంథని గురుకుల కళాశాల విద్యార్థుల ప్రభంజనం

సూర్య మంథని



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదలు చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో మంథని గురుకుల విద్యార్థులు ప్రభంజనం చాటారు. మంథని పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల (బాలురు)కు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బౌతు అభిషేక్ 1000 కి 956 మార్కులు, విద్యాచరన్ 895 మార్కులు, అభిలాష్ 894 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో ఎల్ పవన్ కుమార్ 1000 కి 893 మార్కులు, అజయ్ 867 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో జెట్టి శ్రీనివాస్ 470 కి 458 మార్కులు, సంతోష్ 470 కి 446 మార్కులు, ఆర్ రాజకుమార్ 470 కి 441 మార్కులు, బైపీసీ భాగంలో ఎం రామ్ చరణ్ 440 కి 372, అజయ్ 351 మార్కులు సాధించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి అభినందించారు. ఉన్నత విద్య కోసం గురుకులాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో గురుకులాల ద్వారా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



# సూర్య

రాజన్నసిరిసిల్ల

గురువారం 25 ఏప్రిల్ 2024




## ప్రజా వ్యతిరేక భాజపా కి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు

**- ఎన్నికలప్పుడే మార్నింగ్ నడక పేరిట స్థానికేతర అభ్యర్థులు వస్తారు - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న భారతీయ జనతా పార్టీకి ప్రజలు తమ ఓటు హక్కుతో తగిన గుణపాఠం చెబుతారని ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో మొదటి విడత పూర్తి కాగానే ప్రజానాడీ భారతీయ జనతా పార్టీకి వ్యతి రేకంగా ఉందని తెలియగానే భారతదేశ ప్రధాన మంత్రి హోదాలో నరేంద్ర మోడీ వ్యాఖ్యలు గమనిస్తే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన చట్ట ప్రకారమే మన నిధులను,విధులను తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిసి భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ప్రధానమంత్రి హోదాలో ఉన్న వారు మొదటి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రజల నాడీ భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఉందని తెలిసిన తర్వాత బాగోద్వేగంతో ధనాన్ని ఒకే వర్గానికి పంచుతారని, తాళిబొట్లను కూడా అమ్ముతారని ఒక భావోద్వేగాన్ని ప్రజల్లో తీసుకుపోవడం చూస్తే నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదే అని, ఇండియా కూటమిదే అన్నారు. బిజెపి ఏటా నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వలేదని,జన్ ధన్ ఖాతాల్లోకి రూ.15 లక్షలు ఇస్తామని ఇవ్వలేరని, నిత్యావసర ధరల పెరుగుదలకు కారణమ య్యారన్నారు. ప్రశ్నించే వారిని తొక్కేస్తూ సుమా రుగా 140 మంది ఎంపీలను బహిష్కరించిన బిజెపి పార్టీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి కాబట్టే వారు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతు న్నారన్నారు. వారు మాట్లాడే మాటలను తప్పుప డుతూ ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు కూడా చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలందరూ కూడా మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి తోడ్పాటు అందించాలని కోరారు. వేములవాడ పట్టణంలో నాన్ లోకల్ నాయకులు వచ్చి మార్నింగ్ వాక్ ల పేరిట బాగున్నారా అని మాట్లాడే మాటలను ప్రజలు గమనించాలని అన్నారు. 10 సంవత్సరాలు అధికా రంలో ఉండి పేద ప్రజల గురించి పట్టిం చుకోని వీరు, ఈ ప్రాంతంలోని దేవాలయానికి ఏటా రూ.100 కోట్లు ఇస్తానని ఇవ్వని వీరు, ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారం చేస్తామని చేయని వీరు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు,మల్రిపల్లి రిజర్వా యర్, ఆశరెడ్డిపల్లి ప్రాజెక్ట్, ఎర్ర చెరువు పటేల్ చెరువు, కలిగోట సూరమ్మ ప్రాజెక్ట్ ఇలా రైతులకు ఉపయోగపడే ఏ ప్రాజెక్టు పూర్తి చేయకుండా ఈరోజు ఎన్నికల రాగానే ప్రజలు గుర్తుకు వచ్చి మార్నింగ్ వాకుల పేరిట వస్తు న్నారని, ఎన్నికల రాగానే పెళ్లిలు పేరంటాలకు వచ్చే విల్లు మనకు కావాలా నియోజ కవర్గ ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రతి కార్యక్ర మంలో, మీ కష్టసుఖాల్లో మీ వెంట ఉండే నాయక త్వాన్ని గమనించి మీ అమూల్యమైన ఓటును కాంగ్రె స్ పార్టీ కి వేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయ కులు దాడి మల్లేశం యాదవ్, అంబడి చందు యాదవ్, మేండే రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి బోయినపల్లి పరామర్శ

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలంలోని బాలరాజుపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని బుధవారం కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు తో కలిసి పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పరామర్శలో వారి వెంట మండల అధ్యక్షుడు గోసుకుల రవి, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,ఏస తిరుపతి, రాఘవరెడ్డి,బండ నరసయ్య,తదితరులు ఉన్నారు.

## మాతృ పార్టీ గూటికి చేరిన ఎంపీపీ మల్లేశం

**- బండి సంజయ్, రామకృష్ణ సమక్షంలో బీజేపీ లో చేరిక**



**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు బండ మల్లేశం బుధవారం ఎంపీ బండి సంజయ్, భాజపా జిల్లాధ్యక్షులు ప్రతాప రామకృష్ణ సమక్షంలో ఎట్టకేలకు బీఆర్ఎస్ పార్టీ ని వీడి తన మాతృ పార్టీ (బీజేపీ) కండువా కప్పుకున్నారు. బిజెపి గూటికి చేరిన వారిలో బండ మల్లేశంతో పాటుగా నాయకులు గోపు బాలరాజు ఉన్నారు.

## యూనిక్ ఫైనాన్స్ సంస్థ ఏజెంట్ల పై కేసు నమోదు

**- కాలపరిమితి పూర్తయిన డబ్బులు చెల్లించని సంస్థ. -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

కాల పరిమితి పూర్తయినప్పటికీ డిపాజిట్ దారులకు డబ్బులు చెల్లించడంలో విఫలమైన యూనిక్ ఎస్ఎంసిఎస్ ఫైనాన్స్ సంస్థ ఏజెంట్ల పై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని యూనిట్ సంస్థలో పెట్టుబడులు పెట్టి డబ్బులు తిరిగి పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ఆయా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎస్పి బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన దీకొండ సునీల్ అనే వ్యక్తి యూనిక్ ఎస్ఎంసిఎస్ ఫైనాన్స్ సంస్థకు ఏజెంట్ గా పని చేస్తూ వెంకటాపూర్ గ్రామానికి చెందిన జక్కు లక్ష్మి అనే మహిళతో ఫైనాన్స్ సంస్థలో పెట్టుబడులు పెట్టించారని తెలిపారు. నెలకు 2000 వంతున 49 నెలలు చెల్లిస్తే రెండు సంవత్సరాలు కాల పరిమిత పూర్తయిన తర్వా త రెట్టింపు డబ్బులు ఇస్తామని నమ్మబలికారని ఆయన తెలిపారు. అదే గ్రామానికి చెందిన పొన్నం సరిత అనే మహిళను కూడా ఏజెంట్ గా నియ మించుకొని



వెంకటాపూర్ గ్రామంతో పాటు అగ్రహారం, పోతిరెడ్డిపల్లి గ్రామా లలోని సుమారు 800 ల మందికి పైగా సభ్యుల తో ఫైనాన్స్ సంస్థలో పెట్టుబడులు పెట్టించారని తన ప్రకటనలో వివరించారు. జక్కుల లక్ష్మి టర్మ్ ముగిసిన తర్వాత కూడా డబ్బులు ఇవ్వక పోవడంతో సిరిసిల్లలోని ఫైనాన్స్ సంస్థ ఆఫీసులో సంప్రదించిందని,ఆఫీస్ వారు కూడా స్పందించకపోవడంతో ఎల్లా రెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిం దని ఆయన వెల్లడించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు దీకొండ సునీల్, పొన్నం సరితలపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ అనుమతి లేకుండా ఫైనా న్స్ సంస్థలు నడిపిస్తూ ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. యూనిక్ ఎస్ఎంసిఎస్ సంస్థ బాధితులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

## భర్త రాక కోసం నిరీక్షిస్తున్న తరుణంలో పార్థివ దేహం రాక

**- ప్రముఖ ఎన్నారై : తోట రాం కుమార్**

**- హెూం టౌన్ రెస్టారెంట్ అధినేత : మొట్టల మహేష్ కుమార్ ల ప్రత్యేక చొరవతో దుబాయి నుండి మృతదేహం రాక**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని బాల్ నగర్ కు చెందిన దురిశేటి కొండయ్య (64) గత 19 ఏళ్ల క్రితం దుబాయి దేశానికి వలస వెళ్లి,ఒక మామూలు కార్మికునిగా పనిచేస్తూ గత 25 రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో తుదిశ్వాస విడిచారు. వరుసగా గత 11 ఏళ్లుగా తన భర్త రాకకోసం మృతుని భార్య పుష్పలత,తన ముగ్గురు కూతుళ్లు ఎదిరిచూస్తున్న తరుణంలో ఎట్టకేలకు బుధవారం కొండయ్య శవపేటిక రావడంతో మృతుని కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటి పట్టణ ప్రజల హృదయాలు ద్రవించాయి.దుబాయి నుండి వేములవాడ పట్టణానికి కొండయ్య పార్థీవ దేహం రావడంలో వేములవాడ పట్టణ వాస్తవ్యులు, ప్రముఖ ఎన్నారై తోట రాం కుమార్,హెూం టౌన్ రెస్టారెంట్ అధినేత మొట్టల మహేష్ కుమార్ ల ప్రత్యేక చొరవ అభినందనీయమని పట్టణ ప్రజలు అభినందించారు.మృతుని కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మృతునికి ముగ్గురు కూతుళ్లు, భార్య ఉన్నారు. బుధవారం జరిగిన అంత్యక్రియల కార్యక్రమానికి స్థానిక మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించగా, స్థానిక 15 వ వార్డు కౌన్సిలర్ సుమంత్ రెడ్డి నగదు



ఆర్థికసాయం అందజేసి, దహన సంస్కారాలు పూర్తి అయ్యేంత వరకు ఉన్నారు.మృతుని పెద్ద కుమార్తె దహన సంస్కారాలను నిర్వహిం చడం జరిగింది.

## ఇంటర్ ఫలితాలలో కేజీబీవి విద్యార్థుల ప్రతిభ

**- డీఈవో రమేష్ కుమార్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితా లలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కేజీవీబీ విద్యార్థు లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని జిల్లా విద్యా శాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

**ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో**

సిరిసిల్ల కెజిబివి విద్యార్థని జి. గంగాభవాని ఎంపీసీలో 1000 మార్కులకు గాను 987 మార్కులు సాధించగా, మర్రిపల్లి కెజిబివి విద్యార్థిని ఎం. ప్రసన్న బైపీసీలో 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించిందని ఆయన తెలిపారు. కేజిబివి తంగళ్లపల్లి విద్యార్థిని జి. వైష్ణవి సీఈసీలో 911 మార్కులు సాధించగా,







ఎంపీహెచ్డబ్ల్యూలో విద్యార్థిని పి. హాసిని 980 మార్కులు సాధించిం దన్నారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో కేజిబివి సిరిసిల్ల విద్యార్థిని కె. వైష్ణవి బైపీసీలో 433 మార్కులు సాధించగా,కేజిబివి మర్రిపల్లి విద్యార్థిని జి. హస్విత ఎంపీసీలో 453 సాధించిం దన్నారు. కెజిబివి రుద్రంగి విద్యార్థిని డి. హరిక 452 మార్కులు, కేజిబివి తంగల్లపల్లి విద్యార్థిని వై. అశ్విని సీఈసీ లో 440 మార్కులు , ఎం పి హెచ్ డబ్ల్యు లో సి ఎచ్. రేష్మ 480 మార్కులు సాధించారని డీఈవో తెలిపారు . ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు మొత్తం 205 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 174 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రథమ సంవత్సరం 271 మంది విద్యార్థులకు 230 మంది ఉత్తీర్ణత సాధించారని, మొత్తం 85% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని వెల్లడించారు. కేజీబీవీ గంభిరా వుపేట విద్యార్థులు 100 % ఉత్తీర్ణత సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్న డిఇఓ రమేష్ కుమార్ మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# చేసిందే చెప్పే మహానాయకుడు నరేంద్రమోదీ

- కరీంనగర్ ప్రజలు తలెత్తుకునేలా ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర నాది
- మరోసారి ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించండి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్



**సూర్య, చొప్పదండి**

కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి లేదు, బిఆరెస్ కు ఓటు అడిగే హక్కు లేదు మీరా దేశం కోసం, ధర్మం కోసం పని చేసే బిజెపిని విమర్శించడం అంటూ కాంగ్రెస్,బిఆరెస్ ల పై బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ నిప్పులు చేరిగారు. చొప్పదండి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ అధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో చొప్పదండి పట్టణానికి చెందిన బిఆరెస్ యూత్ అధ్యక్షులు మంద శ్రీరామ్, అనుమాండ్ల రాజశేఖర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బినవేని వెంకటేశం, వర్ధక సంఘం మాజీ అధ్యక్షులు సిరిపురం గంగారాం, మంద అంజయ్య ,మంద రవి, కున వెంకటేష్, చీకట్ల అనిల్, ఎలిగేటి వికాస్, ఉతర్ల సందీప్, మధు, రాజు, ఆకాష్, వంశీ, వరుణ్,కన్ని, శ్రీకాంత్, నరేష్, రుద్ర సాయి తదితరులను బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ఇక్కడున్న కొంద ✓రు నోటి దురద ఉన్న కాంగ్రెస్ నాయకులు దేశం, ధర్మం గురించి మాట్లాడితే నాకేం పనిలేదని కించపర్చేలా మా ట్లాడుతున్నారని మరి ముఖ్యమంత్రి ఎక్కడికిపో యినా దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తానంటున్నాడని అన్నారు.గద్వాల పోయి జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేస్తరు,యాదాద్రి పోయి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు, వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు వాళ్లు మాట్లాడితే కరెక్టు నేను మాట్లాడితే తప్పట ఇదేం న్యాయం అని ప్రశ్నించారు.నేను వాళ్ల లెక్క దేవుడిపై ఒట్టేసి హామీలు అమలు చేయకుండా మోసం చేయడం లేదని దేశం కోసం, ధర్మ రక్షణ కోసం పోరాడుతున్న అన్నారు .కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా నేటికీ తేల్చుకోలేని నాయకులు తనను ఓడిస్తానని బీరాలు పలుకు తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను, ప్రధాని నరేంద్రమోదీ సహకారంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని పిలుపు ఇచ్చారు. తాలు, తరుగు, తేమతో పని లేకుండా వడ్లు కొనాలంటే రూ.700 కోట్లు మాత్రమే ఖర్చు అవుతాయని వడ్లకు బోనస్ కోసం రూ.3,500 కోట్లు అవసరమవుతాయని వీటినే ఖర్చు చేయలేనోళ్లు రుణమాఫీ కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తానంటే నమ్మేదెవరని ప్రశ్నించరు.కేసీఆర్ సర్కార్ మోసాలను ఎండగట్టి ఫాంహౌజ్ లో పడుకున్నోడిని ధర్నా చౌక్ కు గుంజుకొచ్చినానే అక్కసుతో నన్ను ఓడగొట్టాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్ర మంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్, అసెంబ్లీ ప్రబరి రాజేష్, మేకల ప్రభాకర యాదవ్, రాజన్నల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిల్ల శ్రావణ్ , అనుకారి సాయికృష్ణ, చల్ల అనూష్, జీట్ట కుమార్, బొడిగ సురేష్, తాడురి రామక్రిష్ణ, సుధాకర్, గుండేటి శివకృష్ణ, రాజేందర్ శ్రావణ్ మధు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకే విజయావకాశాలు

-కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో ప్రజలకే తెలియదు -బిజెపి కాంగ్రెస్ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయి

- బండి సంజయ్ ని గెలిపించేందుకు కాంగ్రెస్ డమ్మి అభ్యర్థిని పెట్టింది. -క్లస్టర్ స్థాయి కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**సూర్య రాజన్న సిరిసిల్ల**

కేసీఆర్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేసుకున్నా మని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాల యంలో క్లస్టర్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగలా మార్చు కున్నామని,. ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాలుగు నెలల్లోనే ప్రజల్లో అసహనం పెరిగిందని, కేసీఆర్ పాలనకు కాంగ్రెస్ పాలనకు తేడాను ప్రజలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి ఇన్నిరోజులు గడుస్తున్న ఎన్నికల హామీలను అమలు చేయని కాంగ్రెస్ పై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్న ఆయన, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధమయ్యా రన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో ప్రజలకే తెలియ దని, బిజెపి, కాంగ్రెస్ రెండు చీకటి దోస్తులుగా మారి బండి సంజయ్ ను గెలిపించేందుకు డమ్మి అభ్యర్థిని కాంగ్రెస్ పోటీలో పెట్టిందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఎనలేని ఆదరణ ఉందని, స్వార్థ నాయ కులే పార్టీని వీడుతున్నారన్నారు. పోయిన వారిగురించి బాధపడేది లేదన్న కేటీఆర్, గ్రామీణ స్థాయిలో చురుకైన కార్యకర్తలను తయారు చేస్తామని భరోసాన్నిచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ విజయం కోసం శ్రమైంచాలని, భవిష్యత్ లో కార్యకర్తలకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మోడీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగా యని, సామాన్యుడి జీవితం పై మోయాలని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రహదారుల అభివృద్ది పేరుతో పెట్రోల్, డీజిల్ పై అదనపు పన్ను వేసి 3వేల కోట్లు వసూలు చేయడమే గాక, మళ్ళీ టోల్ టాక్స్ వసూళ్లు చేస్తున్నారన్నారు. బండి సంజయ్ మత రాజకీయాలు మాట్లాడుతాడే తప్ప అభివృద్ధి మాట ఎత్తడని విమర్శించారు. బీఆర్ఎస్ పై ప్రజల్లో సానుభూతి ఉందని, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ పార్టీ కి ఓటు వేయలేదని బాధపడుతు న్నారని వెల్లడించారు. అందరం కలిసి గడప గడపకు వెళ్లి మాట్లాడితే మన విజయం పక్కా అవుతుందని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మే 10న సిరిసిల్లకు వస్తున్నాడని కెసిఆర్ పర్యటనలు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. అధికారంలో ఉన్నప్పుడు లబ్ధి పొందిన నాయకులే కష్ట కాలంలో కేసీఆర్ ను వీడి పోతున్నారని, అయినప్పటికీ కేసీఆర్ తెలంగాణ ప్రజల కోసం ప్రజల్లోకి వస్తు న్నాడన్నారు. ప్రచార సభకు మన నియోజకవర్గం నుండి వేలాదిగా హాజరై విజయ వంతం చేయా లని పిలుపునిచ్చారు. అంతకు ముందు కేటీఆర్ తంగళ్ళపల్లి మండలం తాడూరు లో దగ్ధమైన తాటి వనాన్ని పరిశీలించారు అనం తరం పెద్దూరు గ్రామంలో ఎల్లమ్మ సిద్దోగానికి హాజరయ్యారు. కేటీఆర్ వెంట జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, గూడూరి ప్రవీణ్ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి తదితరులు ఉన్నారు.

# ఎస్ వి జె సి 2023-24 జూనియర్ , సీనియర్ఇంటర్ విద్యార్థుల ప్రభంజనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హంగులు, అర్భటలు కాదు, వున్నా స్థితి నుండి ఉన్నత స్థితి చేరుకోవాలి అంటే విద్యే ఆయుధం అని, సామాన్యుడుకి అయినా అగర్భ శ్రీమంతుడుకి అయినా సరస్వతి దేవి కృపా కటాక్షం ఉంటే ఏదైనా సాధ్యం అని, నిరూపిస్తున్న శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జూనియర్ అండ్ సీనియర్ ఇంటర్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎంపీసీ, బైపిసి మొదటి సంవత్సరం విద్యార్థులలో బైపిసి E. దిలీప్(438), ఎంపీసీ T.లిఖిత్ గౌడ్(467),ఎం ఇ సి A. వినయ్(488), సిఇసి M. వైష్ణవి(481), T.కళ్యాణి(466), P.లిఖిత(466), M.స్ఫూర్తి(465), S. లావణ్య(465), CH.తేజరామ్(465), K.అక్షర(463), K. కార్తీక్(463), S.రక్షిత(463), N.వర్షిత(463), P.అనన్య(463). అంతేకాకుండా జూనియర్ బైపిసి విద్యార్థులలో E. దిలీప్(438), E.హర్షిత(436), D. స్ఫూర్తి(435), K.రోహిణి(433), J.పద్మ శ్రీ(433), S.రిషిత(433)... ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు- G.గణేష్(989), J.సంతోష్(989), B. రాహుల్(989), G.సాయి భువన(988), J.హర్షిత(987), A.అంజు శ్రీ(986), M.శ్రీరామ్(986). దీనిలో భాగంగా విజయాన్ని సాధించినటువంటి విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎస్ వి జె సి డైరెక్టర్స్ మహిపాల్ , వరప్రసాద్, రామ్ రెడ్డి, హరికృష్ణ, సంతోష్ రెడ్డి శు భాకాంక్షలు తెలియజేశారు.








# నేటితో ముగిసిన కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి చిన్న హనుమాన్ జయంతి నేటితో ముగిశాయి. ఈనెల 22 నుంచి 24 వరకు హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం అంజన్న దీక్షపరులు కాలి నడకన ఓం శ్రీ రామ జయ జయ రామ జయ రామ జై హనుమాన్ అంటూ దీక్షపరులు కొండగట్టులో మార్మోగాయి. కొండకు చేరుకుని కోనేరులో స్నానంమాచరించి స్వాములు క్యూలైన్లలో వెళ్లి శ్రీఆంజనేయులు స్వామి వారిని దర్శించుకున్నారు. దీక్షపరులు కాషాయం బట్టలతో కొండపైన కాషాయమయంతో పులుముకొని అంజన్న సేవలో తరించారు. నేటితోఅంజన్న చిన్న హనుమాన్ జయంతి ముగిశాయి.

# కొనుగోళ్ళు జాప్యం... రోడ్డెక్కిన రైతన్నలు

**సూర్య కోనరావుపేట**



ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు రై తులు నానా తండాలు పడుతు న్నారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. కోనరావుపేట మండలం గోవిందరావుపేట తండాలో పాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ధాన్యం బస్తాలు తూకం వేసి ఉంచిన గత వారం రోజులుగా సెంటర్కు ఒక్క లారీని కూడా పంపడం లేదని, సంబంధిత జిల్లా అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు. దీంతో బుధవారం ప్రధాన రహదారిపై వడ్ల బస్తాలతో రోడ్డెక్కి రైతులు ధర్నా నిర్వహించారు. తమ సెంటర్ కు లారీలను పంపించి వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు.రైతుల ధర్నాతో సుమారు గంట సేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు చేరుకొని రైతులతో మాట్లాడి లారీలను పంపిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. సెంటర్లో 3 వేల పైగా ధాన్యం బస్తాలు పేరుకుపోయాయని వెంటనే లారీలను పంపించాలని డిమాండ్ చేశారు.వారం క్రితం సెంటర్ నుండి 3 లారీలలో ధాన్యం పంపగా మిలర్లు ఒక్కో లారీకీ 6 క్వింటాల్లు కటింగ్ చేశారని రైతులు వాపోయారు.




# గౌడ కులస్తుల సంక్షేమం కోసమే ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

- లక్ష విరాళం అందజేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి - లక్ష పదివేల 116 విరాళం ప్రకటించిన వాడితల ప్రణవ్....





**సూర్య, వీణవంక**

గౌడ కులస్తుల సంక్షేమం కోసం రేణుక ఎల్లమ్మ విగ్రహం ప్రతిష్ఠించబడుతుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. వీణవంక మండలంలో పోతిరెడ్డిపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన గౌడ కులస్తులతో పాటు రాష్ట్ర బిఆర్ఎస్ నేత పరిపాటి రవీందర్ రెడ్డి సుమారు 20 లక్షలు గుడి గోపురంకు విరాళాలతో, దేవాలయం రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా రెండవ రోజైన బుధవారం వందలాది గౌడ కులస్తుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణలతో డప్పు వాయిద్యాల నడుమ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో రాబోయే కాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి గౌడ కులస్తులతో పాటు గ్రామస్తులంతా సుభిక్షంగా ఉండాలన్నారు.

**౦ లక్ష పదివేల 116 విరాళం ప్రకటించిన వొడితల ప్రణవ్.....**

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గౌడ కులస్తుల కోరిక మేరకు లక్ష పదివేల 116 హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ విరాళం అందించనున్నట్లు ప్రముఖ కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆయన పక్షాన మహోత్సవానికి హాజరై ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ కులస్తులతో వివిధ గ్రామాల గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# బైక్ తో చెట్టును ఢీకొని యువకుడు మృతి

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని రాచ పల్లి శివారులో బైక్ తో చెట్టును ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. జమ్మికుంట మం డలం లోని వావిలాల పక్కన ఉన్న గోపాలపురం గ్రామానికి చెందిన కంది శివ(22) సాయంత్రం సమయంలో రాచపల్లి నుండి గోపాల పురానికి వెళుతున్న సమయంలో రాచపల్లి శివారులో బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఇల్లందకుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శిగా మహమ్మద్ ముజాహిద్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని 54వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొత్తపెల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ ముజాహిద్ ని కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శిగా జిల్లా అధ్యక్షులు నియమించడం జరిగింది. ఈ నియమక పత్రాన్ని కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ తాజుద్దీన్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది.ఈ పార్లమెంట్ స్థానానికి జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ స్థానాన్ని గెలుచుకునే విధంగా ప్రతి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. సహకరించిన జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి, జాతీయ మైనార్టీల అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్, జిల్లా అధ్యక్షులు కవంపల్లి సత్యనారాయణకి ,నగరాధ్యక్షులు నరేందర్ రెడ్డికి, మైనార్టీల అధ్యక్షులు మొహమ్మద్ తాజుద్దీన్ కి, కొత్త పెల్లి పట్టణ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులను ఇబ్బందులు పెడుతుంది

- మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులను ఇబ్బందులు పెడుతుందని మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన దాన్యంకు తేమశాతం తక్కువగా ఉందని సాకులు చెబుతూ కొనుగోలు చేయడం లేదనీ అన్నారు.కొనుగోలు కేంద్రం వద్ద ప్రాథమిక సౌకర్యాలు లేకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడుస్తోంది దీంతో వడ్లను మళ్లీ మళ్లీ ఎండబోయడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు. కావాలని కొనుగోలు కేంద్రాల వద్ద కొర్రీలు పెట్టడంతో రైతులు వ్యాపారులకు తక్కువ ధరకు అనుకుంటున్నారు.ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఏనాడు దృష్టి పెట్టడం లేదు.నేను డిమాండ్ చేస్తున్నాను రాష్ట్రవ్యాప్తంగా అంచనా వేసిన దాన్ని ఎంత,,? ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారు,,? ఎంత రైతులకు పేమెంట్ చేశారు..? ఎన్ని కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొంటున్నారో వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలనీ అన్నారు.అలాగే వ్యాపారులుకుంటున్నటువంటి ధాన్యం ఎక్కడికి పోతుందో విచారణ చేయాలి .ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాల వద్ద కావాల్సిన ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు ధాన్యం తడువకుండా ఉండేందుకు పెద్ద మొత్తంలో టార్పాలిన్లు రైతులకు అందించాలి.యుద్ధ ప్రాతిపదికన అవసరమైన హమాలీలను కేటాయించి ఎటువంటి కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేయాలనీ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, మేకల చంద్రశేఖర్ యాదవ్, విద్యార్థి నాయకుడు చైతన్య, తూల భాస్కర్ రావు, జయంత్, తదితరాలు పాల్గొన్నారు.

# అపర భద్రాద్రిలో అత్యంత వైభవంగా సూర్య రథోత్సవం

- సీత రామలక్ష్మణ ఆంజనేయ వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు
- ఆలయం చుట్టూ తిరిగిన ఎడ్ల బండ్లు

**సూర్య, ఇల్లందకుంట**



కరీంనగర్ జిల్లాలోనే అపర అయోధ్య - అపర భద్రాద్రి గా కీర్తి గడిస్తున్న ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలలో అతి ముఖ్యమైన సూర్య రథోత్సవ( బండ్ల జాతర) కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు ఎడ్లబండ్లను తీరొక రంగులతో చీరలతో అలంకరించి ఊరేగింపుగా తరలివచ్చి దేవస్థానం చుట్టూ 5 ప్రదక్షిణలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీతా రామ లక్ష్మణ ఆంజనేయ వేషధారణలో చిన్నారులు అశ్వవాహనంపై ఇల్లందకుంట గ్రామం నుండి దేవాలయం వరకు రంగురంగుల లైట్లతో, డప్పు చప్పుళ్లతో, మహిళల కోలాటాలతో, డీజే పాటలతో శోభాయాత్రగా వస్తుంటే ఆ దృశ్యాన్ని చూసిన భక్తజనం పరవశించిపోయారు. తమ ఇంటి నుండి మహిళలు గండ దీపాలను తలపై ఎత్తుకొని దేవాలయం వరకు కాలినడకన వచ్చి స్వామివారికి సమర్పించి తమను తమ కుటుంబాలను చల్లగా చూడాలని స్వామి వారిని వేడుకున్నారు . మరి కొంతమంది భక్తులు మేకపోతుల బండ్లను తయారు చేసి జాతర కి తీసుకువచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు బండ్లు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జాతర అనంతరం ఎడ్ల బండ్లను విడిచి భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఆదేశాల మేరకు జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్ఐ రాజకుమార్ లు ఈ కార్యక్రమానికి ఎలాంటి ఆటంకం కలవకుండా తగిన బందోబస్తును ఏర్పాటు చేశారు.

# రాష్ట్రస్థాయి యూత్ మెన్ అండ్ ఉమెన్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో తేదీ 24-04-2024రోజున ఉదయం 08 గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాస్థాయి మెన్ అండ్ ఉమెన్ సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది .ఈ సెలక్షన్లో ప్రతిభ చూపిన వారిలో సిహెచ్ మణిదీప్ ,మర్రి సాయి ప్రశాంత్ ,ఈ సాత్విక్ ,ఎస్ సంజీవ గాండ్ల అక్షర పెద్దపెల్లి ఎంపికైనారు. వీరు రాష్ట్రస్థాయి ఎలైట్ మెన్ అండ్ ఉమెన్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ హైదరాబాదులో జరిగే పోటీల్లో పాల్గొంటారు. వీరిని జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి సత్యనారాయణ ,కొత్తకొండ సంపత్ కుమార్, కరీంనగర్ బాక్సింగ్ బాధ్యులు జి మురళి, జగిత్యాల బాక్సింగ్ సెక్రటరీ జి శ్రీనివాస్ ,ఎం శ్రీకాంత్ కోచ్ మరియు కోచ్ పృథ్వీరాజ్ ,సిరిసిల్ల బాక్సింగ్ బాధ్యులు గోల్కొండ శ్రీరామ్, కోచ్ వికాస్ అభినందించారు.

# తాగునీటి వసతులను కల్పించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలో పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆశలత ఆకస్మికంగా సందర్శించి తాగునీటి వసతులను, పారిశుధ్య పనులను పరిశీలించారు. మిషన్ భగీరథ నీటిని సక్రమంగా వినియోగించాలని మరియు వడగాలులు తీవ్రంగా ఉన్నందున ప్రజలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మంథని డివిజన్ డిఎల్పీవో శంకర్, రామగిరి మండల ఎంపీఓ సమ్మిరెడ్డి, కార్యదర్శి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పోన్నం మౌనిక నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల బీజేపీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధిస్తుందని అన్నారు. బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలుగా చందనాపూర్ గ్రామానికి చెందిన పొన్నం మౌనిక ను నియమిస్తూ రామగిరి మండల అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ నియామక పత్రం ను అందచేయడం జరిగింది. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క బీజేపీ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలిపింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బిజెపి శక్తి కేంద్ర ఇన్చార్జీలు, బూత్ అధ్యక్షుడు పాల్గొన్నారు.

# నవగ్రహ ప్రతిష్టాపన మండపానికి భూమి పూజ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో 700 సంవత్సరాల పురాతనమైన శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో నవగ్రహ విగ్రహాల మరియు మండప నిర్మాణ దాత భూసాల కమల సత్యనారాయణ కుమారుడు రమ్య శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన చార్యులు వేణుగోపాలాచార్యులు, సాగరా చార్యుల మంత్రోచ్చారణల మధ్య అట్టహాసంగా భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, ఎంపిటిసి కొట్టే సందీప్, ఆలయ చైర్మన్ కొలిపాక సత్తయ్య, మాజీ సర్పంచ్ గంట పద్మ, దేవ రామస్వామి, రెండ్ల అశోక్, మాజీ వార్డ్ మెంబర్ బుస బాపన్న, బుసల చిన్న రావు,బుస సాయి రాం, డాక్టర్ శరణ్య మారుతి, బుస మల్లయ్య, వొడితల శ్రీనివాస్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపును పట్టుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**సూర్య మంథని**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ మంథని ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖమ్మంపల్లి శివారు ప్రాంతం వద్ద 60 ట్రాక్టర్ల మేరకు నిల్వ ఉంచిన ఇసుక దంపును టాస్క్ ఫోర్స్ పోలీస్ సిబ్బంది బుధవారం నాడు పట్టుకున్నారు. ఈ ప్రాంతంలో ఇసుక నిల్వ చేశారనే పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ ఐ మరియు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా అక్రమంగా నిలువ ఉంచిన సుమారు60టాక్టర్ల ఇసుక దంపును గుర్తించడం జరిగింది. తదుపరి విచారణ నిమిత్తం టాస్క్ ఫోర్స్ పోలీసులు మంథని ముత్తారం పోలీస్ వారికి సమాచారం అందించి వారికి అప్పగించగా మంథని ముత్తారం పోలీస్ వారు రెవిన్యూ శాఖ అధికారులకు స్వాధీన పరిచారు.

# నోటి మాటతో కాదు.. లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వండి

**-కబ్జా చేయాలని చూస్తే ఊరుకునేది లేదు -మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి 'కొప్పుల'**

**సూర్య-గోదావరిఖని:** పట్టణంలోని లక్ష్మీనగర్, శివాజీనగర్, హనుమాన్ నగర్ రోడ్డు వెడల్పు బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, అభివృద్ధి పేరుతో విధ్వంసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన ఆయన రోడ్డు వెడల్పు కార్యక్రమం లో రోడ్డున పడుతున్న వ్యాపారసులను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో ఈశ్వర్ స్వయంగా కలిసి వారికి నేనున్నాను అంటూ ధైర్యం ఇచ్చారు. అభివృద్ధిని ఎవరైనా స్వాగతిస్తారని, కానీ ఆ పేరుతో విధ్వంసం, కబ్జాలు, వ్యక్తిగత వ్యాపార సామ్రాజ్యాలు నిర్మించుకోవాలని చూస్తే ప్రజల నుంచి తిరుగుబాటు వస్తుందని హెచ్చరించారు. రోడ్డు వెడల్పు కార్యక్రమం ద్వారా రోడ్డున పడుతున్న చిరు వ్యాపారులకు నోటి మాటతో కాకుండా, లిఖిత పూర్వకంగా హామీ ఇస్తే వారికి వారి కుటుంబాలకు భరోసా ఉంటుందని అన్నారు. సింగరేణి, నగరపాలక సంస్థ, ఇతర ఏ ప్రభుత్వ సంస్థ కూడా ఓల్డ్ అశోక థియేటర్ ఉన్న ప్రాంతాన్ని తొలగించలేదని చెబుతుండడం చూస్తుంటే, ప్రవేటు వ్యక్తులు ఏలా ఆస్తులను చేస్తారని ఈశ్వర్ ప్రశ్నించారు.





సాధారణ సింగరేణి కార్మికుని స్థాయి నుండి ఎదిగినవాన్ని...

తాను ఒక సాధారణ సింగరేణి కార్మికుడిగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం ఎదిగిన నాయకుడిని అనే విషయాన్ని కోల్ బెల్ట్ ప్రాంత ప్రజలు గమనించాలని బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కోరారు. ఈ మేరకు బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పర్యటించిన ఆయన సింగరేణి కార్మికులను వారి కుటుంబ సభ్యులను కలుస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం నియోజకవర్గం ఉన్న సమయంలో 2004 లో మొదటిసారిగా ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందని, అప్పటినుంచి ఇప్పటివరకు ప్రజా జీవితంలోనే తాను కొనసాగడం జరుగుతుందని వివరించారు. సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానంటూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోసం చేసి గద్దెనిక్కిందని, ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో తప్పుదోవ పట్టించి గద్దెనెక్కిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసునని అన్నారు. ఇలాంటి మోసపూరిత కాంగ్రెస్, బిజెపి పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని ఈశ్వర్ ప్రజలను కోరారు.

# ఆటో డ్రైవర్ల జీవితాలకు భరోసా ఏది..!?

**- డ్రైవర్ల మృతిపై ప్రభుత్వం స్పందించాలి**

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో డ్రైవర్లు రాష్ట్రవ్యాప్తంగా ఇబ్బందులు పడుతున్నారని, వారికి ప్రభుత్వం భరోసా ఇవ్వాలని ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో ఆటో యూనియన్ల జేఏసీ పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకానికి ఆటో డ్రైవర్ వ్యతిరేకం కాదని, కానీ ఆ పథకం ప్రవేశపెట్టడం మూలంగా ఆటో డ్రైవర్ల జీవితాలే చితికిపోయాయని అన్నారు. గిరాకీ లేక అప్పులు, ఆటో ఈఎంఐలు కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. రాష్ట్రంలో 50 మంది ఆటో డ్రైవర్లు ఇప్పటి వరకే అప్పుల బాధలు భరించలేక చనిపోయారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను చూపెట్టాలని, అట్లాగే ఆత్మహత్య చేసుకున్న ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి 25 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలని, ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల సంఘం జేఏసి అధ్యక్షుడు సిరికొండ శరత్, ఎస్.కె ఫయాజ్, కృష్ణ, ఎస్.కె ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్ట్ ఆధ్వర్యంలో వారసంత లో మజ్జిగ పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ఏంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ అధ్యక్షతన సెంటినరీ కాలనీ లోని వారసంతలో కూరగాయల వ్యాపారులకు మరియు వినియోగదారులకు మజ్జిగ పంపిణీ చేశారు. వీరు 8 ఇంక్లైన్ కాలనీ లోని వారసంత లో గత పది సంవత్సరాలుగా వేసవికాలంలో మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. అలాగే సెంటినరి కాలనీలోని వారసంత లో కూడా ఈ వేసవి కాలం మజ్జిగ పంపిణీ చేస్తామని చెప్పారు. అలాగే నిమ్మకాయ సోడా అమ్మే వ్యక్తికి గొడుగు డొనేట్ చేయడం జరిగింది. అలాగే సెంటినరీ కాలనీలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెూమియో డాక్టర్ రమేష్ సౌజన్యంతో వడదెబ్బ నివారణకు హెూమియో మందు పంపిణీ కార్యక్రమం కూడా చేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, అనంత రాములు, మరియు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బొడ్డు వినయ్ కుమార్, గండి శ్రీనివాస్, చంద్రశేఖర్, సతీష్, బన్నీ, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**-మరో మారు రాష్ట్రస్థాయి మార్కులు**

**సూర్య-గోదావరిఖని:**



పట్టణంలోని కృష్ణవేణి వికాస్ నియర్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. మరో మారు కృష్ణవేణి వికాస్ కళాశాల విద్యార్థులు మహా నగరాలలోని కార్పొరేట్ కళాశాలకు దీటుగా మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఈ.నవ్యశ్రీ 1000 మార్కులకు గాను 990 మార్కులు, సిహెచ్.సాత్విక 983 మార్కులు, ఏ.అక్షిత రెడ్డి 980, ఎం.హన్సిక 980, అదేవిధంగా బైపీసీలో బి.భావన తేజస్వి 959 మార్కులు, సిఈసి విభాగంలో ఎస్.అభినయశ్రీ 914 మార్కులు సాధించారు. అలాగే మొదటి సంవత్సరం ఫలితాలను ఎంపీసీ విభాగంలో ఓ.యశ్వంత్ 470 మార్కులకు గాను 465 మార్కులు, ఆర్మోక్షిత్ 456, ఎస్.రుషికేష్ 455, బైపీసీ విభాగంలో ఎం.దీక్షిత్ గౌడ్ 440 మార్కులకు గాను 408 మార్కులు, సీఈసీ విభాగంలో ఆర్.అక్షయ 500 మార్కులకు గాను 450 మార్కులు, తస్మియా ఫాతిమా 440, ఎండి.సాహిల్ 437 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మరో మారు రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించిన వారి విద్యార్థులను, అధ్యాపకులను కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ నాగండ్ల రవికుమార్, డైరెక్టర్ నాగండ్ల జమున, ప్రిన్సిపల్ ఎం.వెంకన్న, అకామెడిక్ ప్రిన్సిపల్ సందుపట్ల తిరుపతిరెడ్డి అభినందించారు.

# హత్యా రాజకీయాలు చేసే తత్వం కాంగ్రెస్ పార్టీకి లేదు

**-నన్ను నమ్ముకున్న ప్రజల ఆశలను వమ్ము చేయను**

**-రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



హత్యా రాజకీయాలు చేసే తత్వం కాంగ్రెస్ పార్టీకి లేదని, అలాగే మంథని నియోజక వర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాపై ఉందని నన్ను నమ్ముకొని ఓటేసిన ప్రజలను ఆశలను వమ్ము చేయనని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు అధ్యక్షతన సభ జరుగగా పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో చట్టాన్ని చుట్టంగా మార్చి నడి రోడ్డుపైనే హత్యలు చేసిన ఘనత బిఆర్ఎస్ నాయకులదే అని అన్నారు. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లోపంతో అవినీతి మయంగా మారి నేడు ఎడారిగా మారిందని అన్నారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని అవినీతికి పాల్పడ్డ వారిని విడిచిపెట్టి లేదని హెచ్చరించారు. ప్రభుత్వ సొమ్మును చేసి కమీషన్ల కక్కుర్తి పడి నాణ్యత లేకుండా డ్యాములు నిర్మించి బ్రిడ్జిలు నిర్మించి వాటిపై కమిషన్లు తీసుకున్నారని అటువంటి వారిని అధికారులను గాని రాజకీయ నాయకులను గాని విడిచిపెట్టేది లేదని అన్నారు. ఓడేడు బ్రిడ్జి గాలికి కూలిపోయింది అంటే దాని నాణ్యత ఎంత ఉందో ప్రజలకు అర్థమైందని అన్నారు పూర్తి స్థాయిలో విచారణ జరిపించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ప్రతి బీదవారికి ఇల్లు కట్టే కార్యక్రమం ఎన్నికల తర్వాత నిర్వహించడం జరుగుతుందని ప్రతి బీదవానికి న్యాయం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి యాదవ్, ఇనగంటి భాస్కర్ రావు, కోలేటి మారుతి,అన్వర్ భాయ్,సయ్యద్ ఇక్బాల్, గాండ్ల మోహన్,మల్యాల తిరుపతి,రంగు సత్యం,ఆకుల ఓదెలు, శిలారపు మల్లయ్య,ఆడపు రమేష్, ముస్తాక్, మాజీ కో ఆప్షన్ రాఫీక్ సాయి రామ్ గౌడ్, మహేష్ గౌడ్,గట్టయ్య, రఫీక్, శోహెల్,లల్లు, కృష్ణమూర్తి,కిషన్ రెడ్డి,ఇంటియాజ్,అప్సర్, మల్యాల తిరుపతి, వెంకటేష్, అంబీర్, శ్రీనివాస్,బూంపెల్లి మల్లేష్, సుతారి రాజేందర్, భూంపెల్లి రాజయ్య, తొగరి అశోక్, పిడుగు నరసయ్య, పిడుగు శంకర్, పిడుగు స్వామి, దామెర సంపత్, బిల్లా కృష్ణ, అనవేన వేణు, తదితరులు పాల్గొన్నారు.

# స్వీప్ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్ లకు ఓటరు అవగాహన



**సూర్య జగిత్యాల**

ఓటు వేయడం మనందరి బాధ్యత అని, అర్హత గల ప్రతి ఒక్కరూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో తమ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని జిల్లా స్వీప్ అధికారులు కోరారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ బాషా ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణ మున్సిపల్ 6వ వార్డులో బుధవారం స్వీప్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సంక్షేమశాఖ సహకారంతో ట్రాన్స్ జెండర్లతో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమశాఖ అధికారిణి వాణిశ్రీ, స్వీప్ అధికారులు ఎస్ సి కార్పొరేషన్ ఈ.డి.కె.లక్ష్మినారాయణ, జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి చిత్రు, స్వీప్ జిల్లా కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్ తో పాటు అంగన్ వాడి ఉద్యోగులు, బిఎల్వోలు, ఉమెన్ ఎంపవర్ మెంట్ ఉద్యోగులు మరియు జిల్లా ఎన్నికల ఐకాన్, ట్రాన్స్ జెండర్ నిహారిక, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో ఒక ర్యాలీ నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో అర్హత గల ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు.ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సివిజిల్ యాప్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లను వినియోగించుకోవచ్చని అన్నారు. కాగా, అంతకుముందు సమావేశం లో ట్రాన్స్ జెండర్లు తమ జీవనోపాధి, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టి పెట్టి పరిష్కరించి, తమకు ఉపాధి కల్పించాలని కోరారు.

# చిన్నారి సితార పుట్టినరోజున అపన్న హస్తం

**సూర్య-గోదావరిఖని:**



అమెరికాలో ఉంటున్న ఏనుగు పూజ-వివేక్ వర్ధన్ రెడ్డి కూతురు చిన్నారి సితార పుట్టిన రోజు సందర్భంగా గురువారం పట్టణానికి చెందిన పింగళి భాస్కర్ రెడ్డి-రాణి ముద్దుల మనువరాలు సితార కు బర్త్ గిఫ్ట్ గా ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జ్యోతి గాంధీ పౌండేషన్ నిర్వహణలో కష్టాల్లో ఉన్న తిలక్ నగర్ కు చెందిన మానస అనే విద్యార్థినికి అపన్న హస్తం అందించారు. ఈ సందర్భంగా మానసకు భాస్కర్ రెడ్డి అర్థిక సహాయం అందించారు. అదే విధంగాస్థానిక గణేష్ నగర్ లోని మదార్సా అశ్రమంలో ఉన్న పిల్లల మధ్య బర్త్ డే కట్ చేసి, అశ్రమ పిల్లలకు పాకెట్ మనీ అందించారు. పౌండేషన్ కార్యనిర్వహకుడు దయానంద్ గాంధీ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నీలావతి, రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# నయన మనోహరం శ్రీయోగానంద లక్ష్మీనృసింహుడి రథోత్సవం

**సూర్య జూలపల్లి**

మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ యోగానంద లక్ష్మీ, నృసింహస్వామి రథోత్సవం బుధవారం నయన మనోహరంగా సాగింది. గోవింద నామస్మరణలతో క్షేత్రం మార్మోగింది. బ్రహ్మోత్సవాలు శుక్ర వారం స్వామివారి కల్యాణంతో ప్రారంభమయ్యే ఉత్సవాలు ఐదో రోజున రథోత్సవంతో ముగుస్తుంది. బ్రహ్మోత్సవాల ముగింపులో భాగంగా రథోత్సవం (జాతర) బుధవారం ఉదయమే స్వామి వారు రథంపై కొలువు తీరగా రథంను భక్తులే తాళ్లతో లాగుతూ ఆలయ ప్రాంగణంలో ఊరేగించగా భక్తులు స్వామివారికి కానుకలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు, మరికొందరు రథానికి ఎదురుగా మేకలను,గొర్రెలను,కోళ్లను ఎదురిచ్చి మొక్కి కోసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మీనృసింహస్వామి ఆలయానికి ఒక ప్రత్యేకత ఉంది ఎక్కడైనా ఆలయాలు తూర్పు,ఉత్తర ముఖంగా ఉంటాయి కానీ స్వయంభుగా వెలసిన స్వామి వారి ఆలయం దక్షిణముఖాన నెలువై భక్తులకు కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా ప్రసిద్ధికెక్కింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయం అభివృద్ధి చెందింది ఆలయం చుట్టూ సిసి తో పాటు రేకులతో పైకప్పు నిర్మించడంతో ఎండా వానల నుండి భక్తులకు అసౌకర్యం కలగకుండా కృషి చేశారు. జిల్లాలోని భక్తులే కాకుండా రాష్ట్ర రాజధాని నుండి,ఇతర జిల్లాల నుంచి భక్తులువేలాదిగా తరలివచ్చి



స్వామి వారిని దర్శించుకున్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయం కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాలతో జూలపల్లి పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయగా ఎస్సై శ్రీధర్ పర్యవేక్షించారు. భక్తుల వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా,ట్రాఫిక్ సమస్య, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు ఏర్పాట్లు చేయగా భక్తులకు అసౌకర్యం జరగకుండా స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులతో ఎప్పటికప్పుడు ఏర్పాట్ల గురించి ఆలయ కార్యనిర్వాహణాధికారి బొద్దు సదయ్య పర్యవేక్షిస్తు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ సభ్యురాలు గొట్టిముక్కుల రజని,మాజీ ఉప సర్పంచ్ బొజ్జ శ్రీనివాస్,గొట్టిముక్కుల రవీందర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు జెకె శేఖర్ యాదవ్ మహేష్ యాదవ్, కంకణాల జ్యోతిబసు, మద్దెల నరేష్,తీగల అశోక్, కంకణాల వెంకటేష్,సీపెల్లి గోపాలకృష్ణ,తొగరు శ్రీనివాస్, పూరెళ్ల గంగయ్య,కంకణాల శ్రీనివాస్ ,మండల ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**- క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కుంబాల సుధాకర్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి, ఈలోగా తక్షణమే టైం స్కేల్ కల్పిస్తూ టర్మినేషన్ విధానాన్ని ఎత్తివేయాలని, రెగ్యులరైజ్ అయ్యేంతవరకు ఆటో రెన్యువల్ చేయాలని ప్రభుత్వాన్ని సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కుంబాల సుధాకర్, కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల టర్మినేషన్ విధానం తొలగించి, పిటిఐ లను అందరితోపాటు రి ఎంగేజ్ చేయాలని అన్నారు. విద్యాశాఖలో అనుబంధంగా నడుస్తున్న తెలంగాణ సమగ్ర శిక్షలో దాదాపుగా 22వేల మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ పద్ధతిలో వివిధ కేటగిరీలలో గత 15-16 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ విధానాన్ని నిరసిస్తూ ఎన్నో కార్యక్రమాలు గతంలో చేపట్టడం జరిగిందని, నిరవధిక నిరసన కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 13వ తేదీ నాడు హన్మకొండలోని సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక నిరసన శిబిరానికి అప్పటి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని హోదాలో ఏనుముల రేవంత్ రెడ్డి ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేసి , ప్రభుత్వం వచ్చిన 100 రోజులలో మీ సంఘ నాయకులను పిలిపించి మాట్లాడి మీ డిమాండ్స్ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం దాని ఊసే లేదు, పోగా టెర్మినేషన్ పేరుతో 3 - 4 రోజులు తొలగిస్తూ మమ్మల్ని ఆందోళనకు గురి చేస్తూ, ఆర్థికంగా కూడా నష్టపోతున్నామని వాపోయారు.

## యోగానందుడి సన్నిధిలో బిజెపి రాష్ట్ర నాయకులు జెకె శేఖర్ యాదవ్

**సూర్య జూలపల్లి**



పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మీనరసిం హస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవం సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అఖిలభారత యాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి జెకె. శేఖర్ యాదవ్ పద్మావతి దంపతులతోపాటు కుటుంబ సభ్యులు శేఖర్ యాదవ్ సోదరుడు సుమంత్ ఇండస్ట్రీస్ చైర్మన్ జెల్ల మహేష్ యాదవ్ చంద్రకళ దంపతులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు వారికి వేదాశీర్వాదం అందించి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ తరపున వారిని సభ్యులు మర్యాదపూర్వకంగా శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ దక్షిణ ముఖాన వెలసిన స్వయంభు లక్ష్మీనృసింహుడిగా ప్రసిద్ధి చెందిన ఈ దేవాలయాన్ని దర్శించుకున్న భక్తులకు యోగముద్రలో స్వామివారు దర్శనమిచ్చి కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా వెలసిల్లుతున్నారని నానుడితో భక్తులు తమ బంధు మిత్రులకు తెలుపగా రాష్ట్ర ఎల్లలు దాటిఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు రథోత్సవానికివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని ముక్తి పొందుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మీనృసింహ స్వామి కృపకటాక్షలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు గొట్టిముక్కుల రజిని,మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి,జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు కంకణాల జ్యోతిబసు,మాజీ ఉపసర్పంచ్ బొజ్జ శ్రీనివాస్,జెల్ల కనకయ్య,సీపల్లి గోపాలకృష్ణ, అల్లాడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## విదేశాల్లో సెటిల్ కావాలనే వారికి అద్భుత అవకాశాలు

**- ప్రముఖ అంతర్జాతీయ న్యాయవాది కావేటి శ్రీనివాస్ రావు**

**- ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో కెరియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు.....**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



విదేశాలకు చదువుల కోసం... ఉద్యోగాల కోసం వెళ్ళే విద్యార్థిని విద్యార్థులు, ఉద్యోగార్థులు అక్కడి అవకాశాలపై పూర్తిస్థాయిలో తెలుసు కున్నాకే ముందడుగు వేయాలని అంతర్జాతీయ న్యాయవాది కావేటి శ్రీనివాసరావు అన్నారు. ఇంటర్నెట్ వినియోగం విపరీతంగా పెరిగిన ఈ రోజుల్లో మోసగాళ్ల బారిన పడకుండా కెరీర్ని ఏ రకంగా మలుచుకోవాలో ఆయన వివరించారు. పెద్దపల్లి లోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కావేటి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ తాము చదువుకునే రోజుల్లో సమాచారం కోసం ఎంతగానో వెతకాల్సి వచ్చేదని అన్నారు. ఈ తరం యువత విదేశీ అవకాశాలను అందుకోవాలని అన్నారు... ఇక మరో చీఫ్ గెస్ట్ గా వచ్చిన ఇంటర్నేషనల్ కౌన్సిలర్, ఎడ్యుకేషనలిస్ట్ అయిన విక్ గాఫ్ని (డైరెక్టర్ ఆఫ్ ఇంటర్నేషనల్ లా ఫర్మ్ కావేటి ఇంటర్నేషనల్.) మాట్లాడుతూ ఏ దేశానికి వెళ్లిన అక్కడి చట్టాలను గౌరవించాల్సి ఉంటుందని అందుకే అక్కడికి వెళ్లే ముందే ఆ దేశానికి సంబంధించిన అన్ని వివరాలను తెలుసుకోవాలని విద్యార్థిని విద్యార్థులను కోరారు. తప్పుదారి పట్టించే ప్రకటనలను నమ్మకుండా నిజంగా ఆయా దేశాల్లో ఉన్న విద్యా ఉద్యోగ అవకాశాలను సరైన మార్గంలో తెలుసుకొని నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డాక్టర్ అశోక్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్ , నల్లగొండ వివేక్ ,అల్లా రాధిక, చిలుక అవినాష్, ఆదిత్య, అసిబుద్దిన్, ఏవో సురేష్, రాజిరెడ్డి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ నటరాజ్ ,స్వాతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి ,ఉత్పాదకత, రవాణా లక్ష్యాలను అధిగమించండి

**- రక్షణే ప్రథమం అనే విషయాన్ని గుర్తు పెట్టుకొని లక్ష్యాలపై దృష్టి సారించండి**

**- సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం**



**సూర్య-గోదావరిఖని:**

నూతన ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా లక్ష్యాలను అధిగమించేందుకు ప్రణాళికాబద్ధంగా రక్షణకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు వెళ్లాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఎన్.బలరాం రామగుండం రీజియన్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఇక్కడి రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ కార్యలయం నందు ఆర్జీ-1,2,3, ఏ.ఎల్.పి ఏరియాల కు సంబంధించిన జిఎం లు, ఏజెంట్ లు, ప్రాజెక్ట్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఓవర్ బర్డెన్ వెలికితీత, తరలింపు కు సంబంధించిన అంశాలపై సిఅండ్ఎండి సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం సింగరేణి బాస్ బలరాం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్జీ-1,2,3, ఏ.ఎల్.పి ఏరియాల వారిగా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు చేపట్టవలసిన ప్రణాళికలు, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు, నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణాకు సంబంధించి ముందస్తు ప్రణాళికలు గూర్చి జిఎం లకు దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా బొగ్గు గనులలో తీసుకోవాల్సిన రక్షణ చర్యల విషయంలో ఎవరూ కూడా అలసత్వం ప్రదర్శించకూడదని, రక్షణే ప్రథమం అనే విషయాన్ని మరువకూడదని కాస్త గట్టిగా చెప్పారు. అదేవిధంగా బొగ్గు రవాణా సమయంలో తీసుకోవలసిన క్వాలిటీ, రక్షణ చర్యలను అధికారులకు సిఅండ్ఎండి వివరించారు. ఇంకా ఈ సమావేశంలో రామగుండం రీజియన్ కు సంబంధించిన ఆయా ఏరియాలో జిఎంలు చింతల శ్రీనివాస్, ఎల్.వి.సూర్య నారాయణ, ఎన్.సుధాకర్ రావు, పిఒ చంద్ర శేఖర్, ఏజెంట్ బానోతు సైదులు, చిలుక శ్రీనివాస్ తో పాటు ఇతర ఏరియాల ఏజెంట్ లు, ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

**- ఆర్డిఓ గంగయ్య.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**





పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉందాలని ఎన్నికల పరిశీలకులు ఆర్డీవో గంగయ్య పేర్కొన్నారు. బుధవారం కాల్వ క్రీడాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన పదిశిలించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు ఆర్డీవో గంగయ్య మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి పని చేయాలని ఉల్లంఘించిన వారిపై భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ స్లిప్పులను ఓటర్లందరికి పంపిణీ జరిగేలా చూడాలన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పూర్తి నిరంతర తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులను పరిశీలించుకోవాలన్నారు. మహిళలు, దివ్యాంగులు, యువత కోసం మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకుముందు తాహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. తాహసిల్దార్ ఎండి జాహీద్ పాషా ఆర్డీవో గంగయ్య ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట అధికారులు స్థానిక తహసిల్దార్ జాహెద్ పాషా, ఆర్ఐ ఉదయశ్రీ, బి ఎల్ వో లు, సిబ్బంది తదితరులున్నారు.

# ఇంటర్ ఫలితాలలో జిల్లాకు రాష్ట్రస్థాయి ర్యాంకులు

**- డీఐఈఓ సీహెచ్ మోహన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలు రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సిహెచ్ మోహన్ తెలిపారు ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో  జిల్లాకు 13 వ ర్యాంక్ ,సెకండ్ ఇయర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో  జిల్లాకు 16 వచ్చిందని వెల్లడించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు బాలురు 1331 మంది హాజరుకాగా, 599 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 45 శాతంగా ఉందని వివరించారు.వొకేషనల్ విభాగంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 272 మంది హాజరు కాగా, 87 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 31.99 ఉందని పేర్కొన్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు బాలికలు 2211 మంది హాజరుకాగా, 1448 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 65.49 ఉందని డీఐఈఓ తెలిపారు. అలాగే వొకేషనల్ విభాగంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 191 మంది హాజరు కాగా, 134 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 70.16 ఉందని పేర్కొన్నారు. మొత్తం ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో బాలురు, బాలికలు కలిసి 3542 మంది పరీక్షలకు హాజరు కాగా, 2047 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 57.79 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు బాలురు, బాలికలు కలిసి 463 మంది పరీక్షలకు హాజరు కాగా, 221 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 47.73 ఉందని వివరించారు. ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు బాలురు 1154 మంది హాజరుకాగా, 596 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 51.65 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో సెకండ్ ఇయర్ పరీక్షలకు 235 మంది హాజరు కాగా, 117 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 49.79 ఉందని పేర్కొన్నారు. పరీక్షలకు బాలికలు 2026 మంది హాజరుకాగా, 1487 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 73.04 ఉందని డీఐఈఓ తెలిపారు. అలాగే వొకేషనల్ విభాగంలో పరీక్షలకు 204 మంది హాజరు కాగా, 160 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 78.43 ఉందని పేర్కొన్నారు. మొత్తం ఇంటర్ సెకండ్ ఇయర్ లో బాలురు, బాలికలు కలిసి 3180 మంది పరీక్షలకు హాజరు కాగా, 2083 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 65.5 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో  పరీక్షలకు బాలురు, బాలికలు కలిసి 439 మంది పరీక్షలకు హాజరు కాగా, 277 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 63.1 ఉందని వివరించారు.



## హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం రాజన్న గొల్లపల్లి  గ్రామంలో బుధవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందని అన్నారు. ఆంజనేయ స్వామి  ఆశీస్సులతో  రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామానికి ఏలాంటి కీడు రాకుండా స్వామి చల్లని దీవెనలు ఉండాలని వేడుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,నాయకులు ముత్యం, వెంగలి వెంకన్న గౌడ్,అతికం శ్రీనివాస్ గౌడ్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**- జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**

**సూర్య కోనరావుపేట**



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతు ందని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, ఏకపాత్రాభినయాలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన బోధన లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను సర్కార్ బడులలోనే చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దూస రఘుపతి, ఎస్సై ఆంజనేయులు, టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి భూపాల్ రెడ్డి, దుమాల రామ్నాథ్ రెడ్డి, శ్రీనివాసరావు, హెచ్ఎం సత్తు రవీందర్, విద్యార్థుల్లో తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో బుధవారం జరిగిన పలువురి ఆత్మీయుల వివాహ వేడుకల్లో భాగంగా బుజ్జక్క కూతురి వివాహ వేడుకలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు దంపతులు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నికల్ వర్క్ షాప్ ముగింపు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ వారి ఆధ్వర్యంలో ఫ్రంట్ అండ్ డెవలప్మెంట్ ఇన్ హెచ్టిఎంఎల్5, సీఎస్ఎస్3 అను అంశం పై మూడు రోజుల వర్క్ షాపు విజయవంతంగా ముగిసింది. టాస్క్ యొక్క ట్రైనర్ బి. సిరి చందన  మాట్లాడుతూ ఫ్రంట్ అండ్ డెవలప్మెంట్ ఇన్ హెచ్టిఎంఎల్5, సీఎస్ఎస్3  అను అంశం ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎంతో ప్రసిద్ధమైనదని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్  మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకొనుటకు తమ కళాశాల యొక్క లాబరేటరీ అధునాతనమైన మార్పులకు అనుగుణంగా నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువగా వర్క్ షాప్ లలో పాల్గొనడం వలన తమ యొక్క నైపుణ్యం మరియు పోటీ తత్వం పెరుగుతుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్  మాట్లాడుతూ ప్రస్తుత ఇంజనీరింగ్ విద్యలో వర్క్ షాప్ లు ఎంతగానో కీలకంగా మారుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో పి. పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కన్నం వెంకటేశ్వర్లు వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీభత్సం సృష్టించిన కారు తప్పిన పెను ప్రమాదం

**సూర్య జూలపల్లి**



మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం ఓ కారు బీభత్సం సృష్టించగా పెను ప్రమాదం స్థానికుల సమాచారం ప్రకారం పెద్దాపూర్ జాతర నుండి జూలపల్లికి వస్తున్న  ఏపీ 29 ఎం 8501 నెంబరు  కారు పోలీస్ స్టేషన్ దారిలోని సాంబారి వెంకటేశం కిరాణం షాపులోకి దూసుకెల్లడంతో షాప్ బయట రేకులకు వేసిన స్తంభాలను షాపు ముందు భాగంలోని గద్దెలకు ఢీకొని బీభత్సం అదృష్టవశాత్తు షాపులో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. షాపులో సుమారు 50వేల ఆస్తి నష్టం జరిగినట్లు షాపు యజమాని చెప్పారు.కారులో ఉన్న ముగ్గురు యువకులకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. స్థానిక  పోలీసులు ప్రమాదానికి గురైన కారును పోలీసు స్టేషనుకు తరలించారు.



## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

**సూర్య చందుర్తి**



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం చందుర్తి పోలీస్ స్టేషన్ లో రాజకీయా పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్నికలు జరుగుతున్న వేళల అన్ని పార్టీలు సమన్వయంతో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. అందుకు పార్టీల నాయకులు సహకరించాలని సూచించారు. ఎక్కడ అవాంఛనీయమైన సంఘటనలు జరిగిన బాధ్యులపై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక్కడ ఎస్సై శ్రీకాంత్ సిబ్బంది ఉన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకొచ్చిన మరిగడ్డ

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో మరిగడ్డ కమ్యూనిటీ సీసీటీవీ కెమెరా అసోసియేషన్ ఆధ్వర్యంలో రెడ్డి కమ్యూనికేషన్ ఏజెన్సీ తో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు. గ్రామానికి చెందిన జనార్ధన్, హరిబాబు ఆధ్వర్యంలో 8 సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు, రెండు మూడు రోజుల్లో గ్రామంలో ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సన్నహాలు చేస్తున్నారు, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన మరిగడ్డ కమ్యూనిటీ కెమెరా అసోసియేషన్ సభ్యులను ఎస్ఐ శ్రీకాంత్ అభినందించారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

**సూర్య, వేములవాడ**





రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని 4వ వార్డు కౌన్సిలర్ మారం కుమార్ నూతన గృహ ప్రవేశ వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,నాయకులు రామతీర్థపు రాజు పాల్గొన్నారు. వారితో పాటుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు లింగయ్య, లక్ష్మన్,మహేష్, ప్రశాంత్,భగవాన్,సాయి వైభవ్ తదితరులు ఉన్నారు.

## సన్ షైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల సత్య సాయి సేవాసమితి ఆద్వర్యంలో ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ ఆవరణలో సన్ షైన్ హాస్పిటల్ కరీంనగర్ వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు. మరోవైపు ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అవసరం ఉన్నవారికి ఉచితంగా మందుల పంపిణీ చేపట్టారు.

## కన్నుల పండుగగా రాములోరి రథోత్సవం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి లో గల వేములవాడ అను బంధ దేవాలయమైన శ్రీ సీతారామ చంద్రస్వామి రథోత్సవం బుధవారం కన్నుల పండుగ జరిగింది. గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి నుంచి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం రథోత్సవ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథం వద్ద వివిధ గ్రామాలకు చెందిన భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవ ఊరేగింపులో భక్తులు మహిళలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. యజ్ఞచార్యులు మరింగంటి రాంగోపాల చారి, లక్ష్మణాచారి, తిరునహరికృష్ణ లు స్వామివార్లకు చక్రస్నానం,నాగవల్లి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొక్కుల భారత, మాజీ ఉపసర్పంచ్ రాంరెడ్డి, సాసాల మల్లారెడ్డి, జవ్వాజి రవీందర్, తిరుపతిరెడ్డి, ఆలయ సూపరిండెంట్ ఇంచార్జ్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ దేవయ్య, ఆలయ అర్చకులు భక్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి విక్రయదారులను
# బెదిరింపులకు పాల్పడిన కార్పొరేటర్,ఇతరులపై కేసు నమోదు

**- నలుగురి అరెస్ట్ ..రిమాండ్ కు తరలింపు**

**15 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి వాటినే నిజమైనవిగా చూపించి ఇంటిస్థలాన్ని కాజేయడమే గాక విక్రయదారులను బెదిరింపులకు గురిచేసి డబ్బు దోపిడీకి పాల్పడినందుకు గాను 18 వ డివిజన్ కార్పొరేటర్ సుదగోని మాధవి తో పాటు అతని భర్త కృష్ణ గౌడ్ , కొత్త జైపాల్ రెడ్డి లతో పాటు మున్సిపల్ ఆర్ ఐ/ సీనియర్ అసిస్టెంట్ జంకే శ్రీకాంత్ , మున్సిపల్ బిల్ కలెక్టర్ కొత్తపల్లి రాజు తో సహా మొత్తం 12 మంది పై కొత్తపల్లి పోలీసుస్టేషన్ లో కేసు నమోదు కాగా, అందులో నలుగురిని రిమాండ్ కు తరలించారు. కరీంనగర్ బ్యాంకు కాలనీకి చెందిన దొమ్మటి యుగంధర్ 39, 2020 వ సంవత్సరం మార్చి నెలలో రేకుర్తి సర్వే నెంబర్ 16 లో 711 చదరపు గజాల ఇంటి స్థలాన్ని తన భార్య దొమ్మటి లలిత పేరిట ప్రతిభ అనే వ్యక్తి నుండి కొనుగోలు చేసారు. అట్టి ఇంటి స్థలంలో ఒక షెడ్డును నిర్మించుకుని మున్సిపల్ అనుమతి కొరకు దరఖాస్తు చేసుకుని మ్యుటేషన్ ప్రక్రియలో ఉండగా , 2021 మార్చి 17 వ తేదీన స్థానిక 18వ డివిజన్ కార్పొరేటర్ భర్త అయిన సుదగోని కృష్ణ గౌడ్ తో పాటు అతని అనుచరులైన గుడి రమణా రెడ్డి, మహ్మద్ ఫెరోజుర్ రెహమాన్, కాంపెల్లి రామాంజనేయులు మరి కొందరు యుగంధర్ ను పిలిచి ఇట్టి స్థలాన్ని ఎందుకు కొనుగోలు చేసావని , అది వారి అధీనంలో ఉందని అదే రోజు సాయంత్రంలోగా 2లక్షల రూపాయలు ఇవ్వకుంటే అట్టి షెడ్డును జేసీబీ తో కూల్చివేస్తామని బెదిరించా రన్నారు. వారి బెదిరింపులకు స్పందించకపోవడం తో తెల్లవారేసరికి తన షెడ్డును ధ్వంసం చేసి నేల మట్టం చేసారని, అది చూసి బాధపడిన బాధితుడు అతని స్నేహితుడైన పుల్లూరి శ్రీపతి రావు ను వెంట తీసుకుని సుదగోని కృష్ణ గౌడ్ వద్దకు వెళ్లి అడగగా, డబ్బు చెల్లించని యెడల కూల్చివేస్తానని చెప్పానని తెలిపాడన్నారు. తన భార్య సుదగోని మాధవి స్థానిక కార్పొరేటర్ అని వారి అనుమతి లేనిదే అట్టి స్థలంలో ఇంటిని నిర్మించలేమని బెదిరింపులకు గురిచేసాడని బాధితుడు తెలిపాడు. గత్యంతరం లేక తాను అడిగిన 2 లక్షల రూపాయలకు గాను ఒక లక్ష యాభై వేల రూపాయలు ఇస్తానని ఒప్పుకొని రెండు రోజుల్లో చెల్లించానని , చెల్లించే సమయంలో ఇదే సుదగోని కృష్ణ గౌడ్ ఆ డబ్బును తీసుకుంటూ, ఇంటి నెంబర్ కావాలంటే మరియు ఇంటి నిర్మాణ అనుమతి ఇప్పిస్తానని, కానీ అట్టి స్థలం ప్రతిభ అనే వ్యక్తి కి చెందినది కాదని , రేవోజు లక్ష్మీరాజం



అనే వ్యక్తిదని అతని నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి వస్తుందని తెలిపాడన్నడు. తరువాత ఇదే కృష్ణగౌడ్ గ్రామపంచాయతీ నుండి ఇంటి నెం.1-81/ 4/4/4/2/2/1 మరియు మున్సిపల్ ఆఫీసులో మ్యుటేషన్ చేసిన ప్రాపర్టీ ట్యాక్స్ పత్రము బాధితుడైన యుంగందర్ కు ఇచ్చాడని తెలిపారు. తరువాత కొన్ని రోజులకు బేస్మిట్ కట్టడానికి నా భూమిలో ప్రయత్నం చేయగా మళ్లీ కృష్ణాగౌడ్ మరియు వారి మనిషి ఫిరోజ్ ఖాన్లు వచ్చి కట్టవద్దు అని ఆపి బెదిరించినారని , తన పక్క స్థలం లో గుర్రం రాజి రెడ్డి అనే వ్యక్తి బేస్మెంట్ నిర్మిస్తుండగా, అతనెలా నిర్మించగలుగుతున్నాడోనని అడగగా ఇక్కడ గల మొత్తం ఒక ఎకరం ల్యాండ్ మొత్తం కృష్ణ గౌడ్ కి చెందిన రేవోజు లక్ష్మీరాజం కు చెందినదని , అట్టి స్థలాన్ని కొత్త జైపాల్ రెడ్డి 1 కోటి 20 లక్షల రూపాయలకు అగ్రిమెంట్ చేసుకున్నాడని, కొత్త జైపాల్ రెడ్డి అనుచరడైన గుర్రం రాజి రెడ్డి పేరిట వున్నదని, అదే స్థలం కావాలంటే గుంటకు 05 లక్షల రూపాయలు వారికి చెల్లించాలని లేని యెడల అట్టి స్థలంలో వారి అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణం చేపట్టనివ్వమని బెదిరింపులకు గురిచేశారని గత్యంతరం లేక బాధితుడైన దొమ్మటి యుగంధర్ 05 లక్షలు మరియు అతని పక్క ప్లాట్ యజమాని ఉజ్జయిని గంగాధర్ 02 లక్షల రూపాయలు కొత్త జైపాల్ రెడ్డి కి ఇవ్వగా అతని అనుచరుడైన గుర్రం రాజిరెడ్డి పేరిట అగ్రిమెంట్ చేపించారని బాధితుడు తెలిపారు. వారి వద్ద వున్న డాక్యుమెంట్ లు జిరాక్స్ కాపీలు తీసుకుని పరిశీలించగా అవి రేవోజు లక్ష్మీరాజం పేరిట గల నకిలీ అంతిమపట్టాతో పాటు, నాలా మార్పుగా గుర్తించామని, మోసపోయామని గ్రహించిన బాధితులు డబ్బు తిరిగి ఇవ్వమని కోరగా అడ్వాన్సు డబ్బులు ఇవ్వలేదని , విసుగుచెందిన బాధితుడు కోర్టులో ఇంజంక్షన్పై సివిల్ కేసు వేయగా ఇంజంక్షన్ ఆర్డర్ కూడా వచ్చినదని, అది గ్రహించిన కృష్ణగౌడ్ , కొత్త జైపాల్ రెడ్డిలు ఇంజంక్షన్ ఇచ్చిన దానిని రద్దు చేయుటకు కృష్ణాగౌడ్ తన భార్య సుధగోని మాధవి (18వ డివిజన్ కార్పోరేటర్) ద్వారా మున్సిపల్ కార్పోరేషన్లో దరఖాస్తు ఇప్పించి గతంలో మాకు కృష్ణాగౌడ్ ఇప్పించిన ఇంటి నెంబరు రద్దు చేసించినారు. ఇంతలో అక్కడ ఎటువంటి ఇల్లు లేకున్నను మున్సిపల్ ఆర్.ఐ. శ్రీకాంత్ మరియు బిల్ కలెక్టర్ కొత్తపల్లి రాజు అట్టి ఎకరం భూమిలో షెడ్లు ఉన్నట్లుగా చూపించి రేవోజి లక్ష్మీరాజంకు అనుకూలంగా నివేదిక ఇచ్చి. మున్సిపల్ నుండి 14 ఇంటి నెంబర్లు మంజూరు చేయించి వాటి ఆధారంగా అట్టి భూమిని నా భూమితో పాటుగా అందాజ లక్ష్మీరాజం, కృష్ణాగౌడ్ మరియు కొత్త జయపాల్ రెడ్డి అనుచరులతోపాటు రాజేశ్వరి దేవి మరికొందరిపై, మొత్తం 14 డాక్యుమెంట్లు ఒకేరోజు తప్పుడు పత్రాలతో రేవోజి లక్ష్మీరాజం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినాడు. అట్టి రిజిస్ట్రేషన్లపై లక్ష్మీరాజం కొడుకులు పరిపూర్ణాచారి, రాఘవాచారిలు తప్పుడు సాక్షి సంతకములు చేసినారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో

A6. మొహమ్మద్ ఫిరోజ్ ఖాన్ , రేకుర్తి

A7. కాంపెల్లి రామాంజనేయులు గట్టుబుత్కూరు

A9. జంకే శ్రీకాంత్ (మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ / ఆర్ ఐ ) విద్యానగర్

A10. కొత్తపల్లి రాజు , సీతారాంపూర్

A1. రేవోజు లక్ష్మీరాజం

A2. సుధ గోని కృష్ణ గౌడ్

A3. కొత్త జైపాల్ రెడ్డి

A4. సుదుగోని మాధవి

A5. గుడి రమణారెడ్డి

A8. గుర్రం రాజిరెడ్డి

A11. రేవోజు పరిపూర్ణాచారి

A12. రేవోజు రాఘవచారి లపై

Cr. No. 150/2024. U/Sec 120-B, 467, 468, 471, 420, 386, 506, 447, 427 r/w 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరపగా, అందులో నలుగురు నిందితులైన %ూ6, ూ7, ూ9, ూ%10 లను కోర్టులో హాజరు పరచగా, గౌరవ మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించగా, కొత్తపల్లి పోలీసులు నలుగురు నిందితులని జైలుకు తరలించారు.

# వేదవ్యాస హై స్కూల్లో ఘనంగా కాన్వకేషన్ సెర్మని

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేదవ్యాస హై స్కూల్ లో బుధవారం ఉదయం నర్సరీ, ఎల్కేజీ మరియు యూకేజీ చిన్నారులకు కాన్వకేషన్ సర్మని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు పట్టభద్రులకు మాదిరిగా కాన్వకేషన్ గౌను ,హాట్లు ధరించి సర్టిఫికెట్లు అందుకున్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రేమతో, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మార్గదర్శకత్వంలో, చక్కని విద్యాబుద్ధులు అభ్యసించి ,సమాజంలో పేరెన్నిక గన్న వ్యక్తులుగా ఎదిగి తల్లిదండ్రులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ,దేశానికి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం చిన్నారులచే నిర్వహించిన ఎడ్యుకేషనల్ యాక్టివిటీస్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. శ్రీరాంపూర్ మండలంలో మొట్టమొదటిసారిగా కాన్వకేషన్ సర్మని నిర్వహించినందుకు వేదవ్యాస హైస్కూల్ యాజమాన్యాన్ని పలువురు తల్లిదండ్రులు అభినందించారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గుర్రం దివాకర్, ప్రిన్సిపల్ కోట సదయ్య, పేరెంట్స్ కమిటీ సభ్యులు తిప్పని సురేందర్ ,మిట్టపల్లి సబితా ,మారుపాక సౌజన్య ,దాసరి శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు రోజువారి వేతనం పెంచుతాం

**- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

కూలీలకు రోజు వారి వేతనం పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండ లం లక్ష్మీదేవి పల్లి లో ఉపాధి హామీ కూలీలతో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎం పీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ కూలీలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. నిరుపేద గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో సోనియా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిగా హామీ పథకం రూపొందించాలని గుర్తు చేశారు. ప్రతి కుటుంబానికి వందరోజులకు మించి పని కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజువారి వేతనం రు.400 పెంచుతామని హామీ ఇచ్చారు. వేసవికాలంలో ఉపాధి హామీ కూలీల బోనస్ పెంచుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పక్షపాతి అని, ప్రజల సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు అండగా నిలువాలని కోరారు. రాబోయే ఎంపీ ఎన్నికలు తనకు అండగ నిలువాలని కోరారు. నిరుపేద కూలీలకు పని కల్పించాలని సంకల్పంతో ప్రారంభించిన ఉపాధి హామీ పథకానికి ఏటా నిధుల కేటాయింపు తగ్గిస్తూ మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళల సాధికారిక త కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, రు.500 సిలిండర్ అందిస్తున్నామని అన్నారు.రాబోయే ఖరీఫ్ నాటికి రుణ మాఫీ చేస్తామని అన్నారు. తనను ఎంపిగా గెలిపించాలని కూలీలను కోరారు.

# కోరుట్లలో క్యాంపస్ డ్రైవ్

**సూర్య -కోరుట్ల**

పట్టణంలోనిశ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈనెల 28 ఆదివారం ఉదయం 10:30 గంటలకు , ఫ్లిప్కార్ట్ , డెలివరీ, టైమ్స్ ప్రో , యాక్సిస్ బ్యాంక్ ,ఎస్ బ్యాంక్, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ కంపెనీలలో ఉద్యోగాల కొరకు శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది అని కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్లు తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వృథా చేసుకోకుండా కోరుట్ల పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగయువతీ యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు . కోరుట్లలోనే ఉద్యోగాలు కల్పించడానికి మన శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ప్రతి యువతీ యువతకు ఇప్పటివరకు ఎన్నో క్యాంపస్ డ్రైవులు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపస్ డ్రైవ్ లో ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారు. మరింత సమాచారంకొరకు ఈ కింది నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు. 9700899111 8106764653విద్యా అర్హతలు: గ్రాడ్యుయేషన్ మరియు 28 సంవత్సరాలు వయసు మించకూడదు డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ కి సంబంధించిన సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డు మీ యొక్క రెస్యూమ్ తీసుకొని ఇంటర్వ్యూకి రాగలరు అని అన్నారు.

# ఉద్యోగం విషయంలో తలెత్తిన వివాదం.. నిండు ప్రాణం బలి...

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి ఉద్యోగం పెట్టిస్తానని మోసం చేసిన ఘటన ఓ నిండు ప్రాణాన్ని బలికొంది. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన చందా ప్రసాద్(44) కొన్ని సంవత్సరాల క్రితం పుట్ట సతీష్ అనే వ్యక్తికి సింగరేణి ఉద్యోగం పెట్టిస్తానని చెప్తే మేకల యుగంధర్ కు రూ.3 లక్షలు ఇవ్వగా ప్రసాద్ మధ్యవర్తిగా ఉన్నాడు. కానీ మేకల యుగంధర్ సింగరేణి ఉద్యోగం పెట్టించుకోకపోవడంతో పాటు డబ్బులు కూడా ఇవ్వలేదు. దీంతో మధ్యవర్తిగా ఉన్న ప్రసాద్ ను పుట్ట సతీష్ పలుమార్లు డబ్బులు ఇవ్వమని అడగడమే కాకుండా బూతులు తిట్టడం, శాపనార్థాలు పెట్టడంతో తీవ్ర మనస్థాపానికి చెంది ప్రసాద్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈనెల 22న రాత్రి పుట్ట సతీష్ అతని కుటుంబ సభ్యులు ప్రసాద్ ఇంటికి వచ్చి మా డబ్బులు మాకు ఇవ్వాలని లేకుంటే నాశనం అవుతావని శాపనార్థాలు పెట్టడంతో పాటు, నువ్వు ఎందుకు బతికున్నావు.. చావు.. నువ్వు చస్తే మేం పైసలు అడగం అంటూ అతని కుటుంబ సభ్యులను దూషించినట్లు స్థానికులు తెలిపారు. దీంతో తీవ్ర



మనస్తపానికి గురైన ప్రసాద్ మంగళవారం సాయంత్రం ఇంటి పైకప్పుకు తాడుతూ ఉరి వేసుకోగా అతని భార్య స్థానికుల సహాయంతో హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆ తర్వాత ఆసుపత్రి వైద్యులు ప్రసాద్ మృతి చెందినట్లు చెప్పారు. ఈ ఘటనపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ టి.శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.